సంపుటి : 1 ఫిబ్రవరి 2010 సంచిక : 6

# అద్భుతఘడియ

మాసపత్రిక

**ADHBHUTHAGHADIYA**

## Good News Messengers వారి పరిచర్యలో - వొక అంశము-

పేదలు, కుష్ఠురోగులు, నిర్భాగ్యుల పట్ల కనికరపూరిత ఆర్థిక సహాయము, నూతన వస్త్ర బహూకరణ ప్రేమవిందు.














## 'House of Hope' అనాధ శరణాలయాలలోని 40 మంది బిడ్డలకు ప్రేమవిందు - నూతన వస్త్రాల బహుకరణ వారిచే క్రిస్మస్ ప్రదర్శనలు


















# అద్భుతఘడియ

Volume-5, Feb 2010

Chief adviser



అడ్రస్ :
**అద్భుతఘడియ**
**మాస పత్రిక**
**పోస్ట్‌బాక్స్ -306**
**హేనా మేన్షన్స్**
**222, కన్నావారితోట 4వ లైను,**
**గుంటూరు - 522004.**
A.P. ఇండియా

సంవత్సర చందా రూ. 200/-లు.
విడిప్రతి రూ. 20/-లు



## సంపాదకీయ శుభసందేశం

ప్రభువైన యేసుక్రీస్తు వారి ఘనమైన నామంలో మన ప్రియ పత్రికా పాఠకులకు, అద్భుతఘడియ కార్యక్రమ ప్రేక్షకులకు హృదయపూర్వకమైన శుభాభివందనాలు. అప్పుడే నూతన సంవత్సరంలోని వొక నెల గడచిపోయింది. ప్రభుని రెండవ రాకడ సూచనలు ప్రబలమవుతున్నాయ్. కోటి మంది జనాభా కలిగిన హైతీదేశంలో ఘోరమైన భూకంపం సంభవించి లక్షమంది ప్రజలు మృత్యువాత పడ్డారు. ఇంకా లక్షశవాలు శిధిలాల క్రింద చిక్కుకుపోయాయని అంచనా వేస్తున్నారు. ఆహారం కొరకు ఆ ప్రజలు చేస్తున్న ఆర్తనాదాలు మిన్నంటుతున్నాయ్. మన రాష్ట్రంలో సైతం వొక ప్రాంతం వారు యింకొక ప్రాంతం వారిపై లేస్తున్నారు. విద్వేషాగ్నులు రగులుతున్నాయ్. ఆహార పదార్థాలు ధరలు సామాన్యుని అందుబాటులో ఎంత మాత్రం లేవు. ఇలాంటి అంతరాల మధ్య దొంగతనాలు, దోపిడీలు, ఉగ్రవాదాలు ఎందుకు పెచ్చరిల్లవు? అమెరికాలాంటి అగ్రదేశాలు ఆర్థిక మాంద్యం దెబ్బకు విలవిలాడిపోతున్నాయ్.

ప్రభుని రాకడ అతి సమీపంలో వుందని గుర్తెరిగిన క్రైస్తవులు ఆయన రాకడ కొరకు తమ్మును తాము సిద్ధపరచుకొని ప్రబలంగా సువార్త సేవ జరిగించాలి. ఇహలోకంలోని తమ ఆస్తిపాస్తులు ఖర్చుపెట్టి పరలోకంలో ధనాన్ని సమకూర్చుకోవాలి. దైవజనులు శాంతవర్ధన్‌గారి ప్రార్థనల వలన, పరిచర్యలవలన దేవుడనేక మంది అన్యులను రక్షణలోనికి నడుపుతున్నాడు. వారి ద్వారా అనేక అద్భుత స్వస్థతలను సూచక కార్యాలను ప్రభువు జరిగిస్తున్నాడు. మీరు వారి ఆయురారోగ్యాలనిమిత్తం అనుదినం ప్రార్థించాలని మనవి.

వారి ప్రార్థనల ద్వారా జరిగిన అద్భుతాన్ని బట్టి వొక వ్యాపారవేత్త Guntur లో జరిగిన All Night Prayer లో బహిరంగ సాక్ష్యమిచ్చి లక్ష రూపాయల కానుక యివ్వగా దాన్ని కూడా వారు ఖమ్మం జిల్లా మధిరలో జరిగిన సభల ఖర్చులకు యిచ్చి వేశారు. ఏ విదేశీ సహాయము లేకున్నా ఎల్షద్దాయ్ సభ్యులు, మీరు యిచ్చిన సహాయ సహకారాలను బట్టి అక్కడ అద్భుత మహాసభలు జరిగాయ్. ప్రస్తుతానికి ఎటువంటి విదేశీ సహాయం లేకనే గుంటూరులోని House of Hope లోని అనాధశరణాలయంలోని బిడ్డలు పోషింపబడ్తున్నారు. మీరు అద్భుతఘడియ T.V. క్లబ్‌లో చేరి నెల నెలా మీ వంతు సహాయాన్ని పంపి Good News Messengers వారి 12 రకాల పరిచర్యలకు సహకరించమనవి. తద్వారా తప్పక దేవుడు మిమ్ములను ఆశీర్వదించి తీర్తాడు. ఎట్టి సందేహంలేదు క్రీస్తు ప్రేమను బట్టి మీరు చూపే ప్రేమను మరచి పోవడానికి ఆయన అన్యాయస్థుడైన దేవుడు కాదని గుర్తుంచుకోండి (హెబ్రీ 6:10). ఇట్లు - మీ ఎడిటర్ , **షాలి**

**అత్యవసర ప్రార్థనా అక్కరలకు ఫోన్లు (0863) 2354536, సెల్ : 9848113886**

**మీ జీవితానికి అవసరమైన అద్భుతం జరిగితీరాలంటే కనీసం 7 సార్లైనా క్రింది కూడికలకు క్రమంగా వచ్చి దైవాశీస్సులు పొందండి**

**GUNTUR** స్థలం : గుంటూరు కన్నావారితోట 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**సమయం :** ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు

ప్రతినెల 2వ శనివారం రాత్రంతా **సంపూర్ణ రాత్రి ప్రార్థనారాధన**

రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు ఫిబ్రవరి 13 (మళ్లీ మార్చి 13 రాత్రి)

ఏ భేదమును లేక అందరికి ప్రేమ పూర్వక ఆహ్వానం

**VIJAYAWADA** ఫిబ్రవరి 20 (మళ్లీ మార్చి 20)

**అద్భుతఘడియ మహిమాన్విత మహాసభ**

**స్థలం :** విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో (హోటల్ ఐలాపురి వెనుక)

**సమయం :** ప్రతినెల మూడవ శనివారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు

**వివరాలకు ; డా॥ జేకి 9849819094, 9848113886**

**HYDERABAD** ఫిబ్రవరి 16 మంగళవారం

**కుటుంబ ఆశీర్వాద మహాసభ**

**స్థలం :** సెంటినరి బాప్టిస్ట్‌చర్చ్ (క్లాక్‌టవర్ ఎదురుగా) సికిందరాబాద్

**సమయం :** సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు

దైవజనులు శాంతవర్ధన్‌గారు దైవసందేశమిచ్చి ప్రతి వొక్కరి కోసం వ్యక్తిగతంగా ప్రార్థిస్తారు

**ముఖ్య గమనిక** పరిచర్యకోసం మీ కానుకలను, క్రాస్‌చేసిన మీ చెక్కులను, డ్రాఫ్టులను Good News Messengers పేరున తీసి రిజిస్టర్డ్ పోస్ట్‌లో క్రింది అడ్రసుకు పంపండి. ఆన్‌లైన్ ద్వారా డబ్బు పంపేవారు వొక పోస్ట్ కార్డ్ పై ఆ వివరాలను మాకు తెలియచేయాలి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,
కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004.

ఈ పత్రిక సంవత్సరమంతా మీ గృహాన్ని దర్శించాలంటే నేడే మీ సంవత్సర చందా రూ. 200/-లు పంపించమనవి.

ఆన్‌లైన్ అకౌంట్ నెం. **10145262311**

గుంటూరు S.B.I. నగరంపాలెం బ్రాంచి నంబర్ **4104** అకౌంట్ హోల్డర్ **M.S. శాంతవర్ధన్**

## *Congratulations!* **Wedding Bells**

1. Mariabishekam with Santhi Kumari at Guntakal.  2. Renee Vedam with Stephen at Vizag

## ప్రభువునందు మృతులు ధన్యులు

**1.** శ్రీమతి వరలక్ష్మి R.R.K. మూర్తి (హైదరాబాద్) **2.** డా॥ ఆల్‌ఫ్రెడ్ (మోత్కుర్) **3.** రెవ.డా॥ కె. డేవిడ్‌రాజ్ (వైజాగ్)

గమనిక :- పాఠకులు ఈ కుటుంబసభ్యుల ఆదరణ నిమిత్తం ప్రార్థించండి. ఈ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం. - ఎడిటర్.

## 2009 జనవరి – బైబిల్ క్విజ్ సమాధానాలు

**విజేతలు : (1)** శ్రీమతి B. ఆనీమేరి, హైదరాబాద్ **(2)** శ్రీ B. జీవరత్నం, హైదరాబాద్

(1) నిర్గమ 37:1 (2) మార్కు 7:11,12 (3) యోహాను20:16 (4) మార్కు 7:34 (5) ప్రకటన 22:2 (6) ఎస్తేరు 1:19, 21 (7) ఆది 3:6 (8) నిర్గమ 28:17-20 (9) యోహాను 15:15 (10) కీర్తన 92

## 2010 ఫిబ్రవరి – బైబిల్ క్విజ్ ప్రశ్నలు

**(1)** అగ్ని జ్వాల దేని దహిస్తుంది? **(2)** ప్రియురాలు ఎవరు? **(3)** పిల్లలు తల్లులను దేని కొరకు అడుగుతారు? **(4)** దేవుని బలాతిశయం ఎక్కడ వుంది? **(5)** ఎవరు ముత్యం కంటే అమూల్యమైనవారు? **(6)** దైవాసక్తి కల్గిన వారెవరు? **(7)** సువార్తల్లో విశేషంగా పేర్కొనబడిన ఆహార పదార్థాలేవి? **(8)** బాధపడుచూ పడుకున్న వ్యక్తి ఎవరు ? **(9)** మిక్కిలి దుఃఖపడిన వ్యక్తి ఎవరు? **(10)** దేనికి దూరంగా వుండాలి?

మీ సమాధాన పత్రాలు ఫిబ్రవరి 20 వ తేదీలోగా మాకు చేరేటట్లు 5 రూ॥ల రెండు పోస్టల్ స్టాంపులు కూడా మాకు జతచేసి పంపాలి. మా అడ్రస్ : అద్భుతఘడియ, బైబిల్ క్విజ్, P.O. Box : 306, గుంటూరు-522 004. ఇండియా.

## వధువు కావలెను

1. ఇంటర్ చదివి ఆర్మీ-టెలిఫోన్ ఎక్సేంజ్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తూ నెలకు 15,000/-లు జీతం కలిగిన యువకునికి, రక్షింపబడి విశ్వాసియైన కుల ప్రమేయం లేనటువంటి యువతి కావలెను. (BHA-ING)
2. ఒక చక్కని మిషనరీ సంస్థకు చెంది ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలో B.Tech, M.S. (ఆస్ట్రేలియా) చేసి U.S. లో ఉద్యోగం చేస్తున్న 29 సం॥ల (ఎత్తు 5"6" ) యువకునికి మంచి విశ్వాసియైన వధువు కావలెను. (SARI)
3. B.Tech చదివి State Bank of Hyderabad లో ఉద్యోగంచేస్తున్న (ఎత్తు 5"6" ) (వయసు 29 సం॥ల) వరునికి వధువు కావలెను (DAVI-NAND).
4. M.C.A. లో Gold Medal సాధించి అమెరికాలో Soft-Ware ఇంజనీర్‌గా నెలకు 2లక్షల రూ॥లు జీతం కలిగిన 28 సం॥ల కాపుకులం గల క్రైస్తవ విశ్వాసికి చక్కని వధువు కావలెను (SRINI-U.S.).
5. ఆస్ట్రేలియాలో Computers Systems లో M.S. సాధించి (Hyderabad లో B.Tech ) ఉద్యోగిగా వున్న 28 సం॥ల క్రైస్తవ యువకునికి ( B.C.D. ) (ఎత్తు 5"5" ) B.C.(D) కి చెందిన మెడికల్ డాక్టరైన ఇంజనీరైన వధువు కావలెను. (MOOD-HYD).
6. B.Tech, M.A., M.D., Ph.d చేసి సెంట్రల్ ఇండియా థియోలాజికల్ కాలేజిలో Dean గా పనిచేస్తున్న 30 సం॥ల యువకునికి (కలెక్టర్‌గారి కుమారుడు) ప్రభువును, పరిచర్యను ప్రధానంగా ప్రేమించే యువతి వధువుగా కావలెను (VENKAT M.P.).

## వరుడు కావలెను

1. 10 వ తరగతి చదివిన విశ్వాసియైన క్రైస్తవ యువతికి విశ్వాసియైన వరుడు కావలెను. (ARU-NAN).
2. B.A. (Litt) చేసి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేయుచున్న విశ్వాసియైన యువతికి విశ్వాసియైన వరుడు కావలెను. (ANI-GNT).
3. ఒక కులీన కుటుంబానికి చెందిన 25 సం॥ల మెడికల్ డాక్టర్‌కు (ఎత్తు 5"4" ) మంచి విశ్వాసియైన సమాన హోదాగల వరుడు కావలెను. (KAV-KHAM).
4. హిందూ కమ్మకుటుంబం నుండి రక్షింపబడిన మంచి విశ్వాసియైన వధువు- వయసు 25 సం॥లు - చదువు M.Sc. (Organic Chemistry)-(SAH-KODA)
5. 32 సం॥ల బహు చక్కని అందమైన విశ్వాసియైన యువతి (ఎత్తు 5"4" ) B.A. (Litt) చేసి Computers లో Sports లో ప్రజ్ఞకలిగి ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో Permanent Job కలిగిన యువతి పుట్టుకతో కొంత వినికిడి లోపం మాట్లాడగలదు (Regi-GNT).
6. 36 సం॥ల క్రైస్తవ (B.C.C.) యువతి - తెల్లని మేనిఛాయ M.S.C. (మైక్రో బయాలజి) నెలజీతం 17 వేల రూ॥లు (ఎత్తు 5"3" ) (PRA-GUDI).
7. 31 సం॥ల B.Tech (Computers) (B.C.C.) క్రైస్తవ యువతికి వరుడు కావలెను. బెంగ్లూర్‌లో Software Engineer ఉద్యోగం. నెలజీతం 75 వేల రూ॥లు (NAKSHATHRA-GUDI).
8. ఒక కులీన కుటుంబానికి చెంది B.Pharmacy చేసి బెంగ్లూర్‌లో ఉద్యోగం చేస్తున్న బహుచక్కని క్రైస్తవ యువతికి (ఎత్తు 5"2") (వయసు 22 సం॥లు), ఆలిండియా సర్వీసులో ఉద్యోగం చేస్తున్న (I.A.S. లేక I.R.S.) వరుడు కావలెను (SHEKI-RAJ).
9. M.Tech (Biotechonology) చదివి Ph.d చేస్తున్న 25 సం॥ల యువతికి వరుడు కావలెను (PREM-NEL).
10. B.Tech చేసిన 26 సం॥ల యువతి (ఉద్యోగం ఢిల్లీలో) (ఎత్తు 5"5" ) (B.C.C.) వరుడు కావలెను. ఆమె సోదరుడు U.S. లో వున్నాడు. (PRI-KOVU).

# నన్ను జ్ఞాపకం చేసుకో! (దైవసందేశం)



**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్**
(అద్భుతఘడియ T.V. దైవసందేశకులు)

కళాశాల చదువులన్ని ముగిసిపోయింతర్వాత ఎవరి ఇళ్లకు వారు భారభరిత హృదయాలతో, కొంగ్రొత్త ఆశలతో శాశ్వతంగా వెళ్లిపోయే విద్యార్థిని, విద్యార్థులు, సహచరులు ఒకరినొకరు తమను జ్ఞాపకం వుంచుకోమని అభ్యర్థించడం సహజమే! కళాశాలను, తమకు విద్య అందించిన అధ్యాపకులను మరిచిపోకుండ కాలేజీలోని అనుభవాలను జ్ఞాపకం చేసికొంటూ ధైర్యంగా ముందుకు సాగిపోవాలని అధ్యాపకులు విద్యార్థులకు హితవు చెప్పడం కూడా పరిపాటే! కానీ నూతన జీవిత పరిధిలో ప్రవేశించి సంవత్సరాలు గడిచేకొద్దీ గతాన్ని ఎంతోమంది మరచిపోతారు. క్షుణ్ణంగా గతకాలంలోని అనుభవాలను, గతంలో తారసపడిన వ్యక్తులను గుర్తుంచుకొనేవారు కొద్దిమందే వుంటారు.

దేవుడు తన జనులను గూర్చి పరితాపంతో పలుకుతున్న మాటలను చూడండి. **" కన్యక తన ఆభరణములను మరచునా? పెండ్లి కుమారి తన ఒడ్డాణమును మరచునా? నా ప్రజలులెక్కలేనన్ని దినములు నన్ను మరచియున్నారు"** యిర్మియా 2:32.

మనం దేవుని మరచిపోయినా ఆయన మనలనెన్నటికిని మరువడు. దేవుని వాక్యంలో చూసినట్లైతే అటువంటి సంఘటనలు కోకొల్లలు. తప్పిపోయి పాపంలో జీవించినప్పటికి పరితాపంతో తన బిడ్డలు అల్లాడిపోతూ దేవుని తమను జ్ఞాపకం చేసుకోమని కేకలు వేసినప్పుడు ఆయన జ్ఞాపకం చేసుకొని వారిని రక్షిస్తూనే వచ్చాడు.

పాత నిబంధన గ్రంథంలో మనం చూసినట్లైతే దేవుని చేత ఏర్పరచబడిన సాధనమైన సంసోను, దేవుని నిబంధనను మరచి ప్రాణాపాయంలోపడి పోయాడు. కామోద్దీపనను కలిగిస్తూ వచ్చిన అతని కనుగుడ్లు ఊడదీయబడి శత్రువులైన ఫిలిష్తీయుల చెరలో అతడు మ్రగ్గిపోతూ జీవము లేని దేవత దాగోను దేవాలయంలో రక్త కన్నీరు కారుస్తూ జీవముగల దేవుడైన యెహోవా కృపను గుర్తుతెచ్చుకుంటూ

**"యెహోవా, ప్రభువా! దయచేసి నన్ను జ్ఞాపకము చేసికొనుము. దేవా! దయచేసి ఈసారి మాత్రమే నన్ను బలపరచుము. నా రెండు కన్నుల నిమిత్తం ఫిలిష్తీయులను ఒక్కమారే దండించి పగతీర్చుకోనిమ్మని"** అని దేవునికి మొరపెడ్తున్నాడు (న్యాయాధి 16:28)

ఒక రీతిగా చూస్తే సంసోను ఈ దశలో కూడా లోతైన మారుమనస్సు కలిగివున్నట్లు మనకు అనిపించదు. దావీదువలె అతడు 'దేవా! నీకు కేవలము నీకే విరోధముగా నేను పాపము చేసియున్నాను. నీ దృష్టి యెదుట నేను చెడుతనము చేసియున్నాను' (కీర్తన 51:4) అని ప్రార్థించడం లేదుగాని తన కన్నుల నిమిత్తం పగతీర్చుకోవాలని స్వార్థపూరితమైన వాంఛతో కూడిన ప్రార్థన మాత్రం చేస్తున్నాడు. ఈ దశలో దేవుడు అతని ప్రార్థనను తృణీకరించి వుండవచ్చు.

'నీ ప్రార్థన నేనెందుకు వినాలి? నీ జీవితకాలమంత నేను పరిశుద్ధాత్మ ప్రభావంతో నిన్ను నేను ఆవరించినప్పటికీ నీవైతే నీ బ్రతుకంతా కామతృష్ణతోనే గడుపుతూ వచ్చావ్. తిమ్నాతుకు వెళ్లి సున్నతిలేని ఫిలిష్తీయుల వంశానికి చెందిన అన్యస్త్రీని వాంఛించావ్. గాజాకు వెళ్లి వేశ్య నొకతెను చూచి ఆమె చెంత చేరావ్. దెలీలా అనే దుష్ట స్త్రీని మోహించి నీ బలము యొక్క మర్మమును ఆమెకు తెలియజేసి నా నిబంధనను ఉల్లంఘించావ్. ఇటువంటి అక్రమ జీవితము కల్గిన నిన్ను నేనెందుకు క్షమించాలి? తీరా యిప్పుడు శత్రువుల చేతిలో చిక్కి మరణావస్థలో వున్నప్పుడు నన్ను ఆశ్రయిస్తున్నావా? భ్రష్టుడా! ఎందుకు యిప్పుడు నేను నీ మొర వినాలి? అని దేవుడు అని వుండవచ్చు. అయితే దేవుడు ఆ రీతిగా అనలేదు. మనము ఆయన శరణు వేడినప్పుడు ఆయన మన తప్పులెంచడు.

**"యెహోవా తన సేవకుల ప్రాణమును విమోచించును ఆయన శరణుజొచ్చిన వారిలో ఎవరును అపరాధులుగా ఎంచబడరు"** (కీర్తన 34 : 22) తప్పిదములు కనిపెట్టిచూస్తే నీవుకాని, నేనుకాని, మరెవ్వరు కాని ఆయన యెదుట నిలువలేరు

అయినను జనులు నీయందు భయభక్తులు నిలుపునట్లు నీయొద్ద క్షమాపణ దొరుకును. **" యెహోవా నీవు దోషములు కనిపెట్టి చూచిన యెడల ప్రభువా ఎవడు నిలువగలడు?"** (కీర్తన 130 : 3-4).

దేవుడు మనం మన పాపాల నిమిత్తం పశ్చాత్తాపపడి ఆయన శరణు జొచ్చినప్పుడు. ఆయన మన గతాన్ని త్రవ్వితీసి, మన గత దోషాలను బట్టి, మనం పడిపోయిన విషయాలనుబట్టి, మన తిరుగుబాటు, ద్రోహ క్రియలను బట్టి మన పాపక్రియలను బట్టి అప్పుడు గుర్తు చేసుకొని వాటిని ఎత్తి చూపుతూ మనలను నిందించి అవమాన పరచేవాడు కాడు. మనుష్యులైతే అలాగున చేస్తారు. అందుకే దేవుని వాక్యంలో ఈ రీతిగా వ్రాయబడింది.

**" కాగా దేవుడు వారి మూలుగును విని, అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో తాను చేసిన నిబంధనను జ్ఞాపకముచేసికొనెను. దేవుడు ఇశ్రాయేలీయులను చూచెను; దేవుడు వారియందు లక్ష్యముంచెను"** (నిర్గమ 2:24:25)

**"ప్రభువా, నీవు దయాళుడవు క్షమించుటకు సిద్ధమైన మనస్సు గలవాడవు. నీకు మొఱ్ఱపెట్టువారందరి యెడల కృపాతిశయము గల వాడవు"** (కీర్తన 86:5) అని ప్రభుని గూర్చి వ్రాయబడింది.

**"వారి పాపములను, వారి అతిక్రమములను ఇకను ఎన్నటికిని జ్ఞాపకము చేసికొనను"** (హెబ్రీ 10:17) అనేది ఆయన వాగ్దానం.

మనము నమ్మదగని వారమైనను ఆయన నిరంతరం నమ్మదగిన దేవుడుగానే వుంటాడు ( II తిమోతి 2:13). ఆయన నమ్మదగిన దేవుడు కాబట్టి యేసుక్రీస్తునందు ఆయన వాగ్దానాలన్ని అవునన్నట్టుగానే వున్నాయ్. ( II కొరింథి 1:20). కాబట్టి దేవుడు క్రింది వాక్యంలో చేసిన వాగ్దానాన్ని అనుసరించి సంసోను మొరను విన్నాడు. సంసోను అడిగిన ప్రకారమే దేవుడు చేసాడు.

**"ఆపత్కాలమున నీవు నన్ను గూర్చి మొఱ్ఱపెట్టుము. నేను నిన్ను విడిపించెదను నీవు నన్ను మహిమ పరచెదవు"** (కీర్తన 50 : 15)

సంసోను ఆ రీతిగా విపత్కర పరిస్థితులలో సైతం దేవుని కృపలో విశ్వాసముంచడాన్ని బట్టి పరలోక రాజ్యంలో ప్రవేశించగలిగాడు. (మత్తయి 18:12). అంతేకాదు విశ్వాసవీరుల జాబితాలో కూడా చేర్చబడ్డాడు (హెబ్రీ 11:32).

క్రొత్త నిబంధనలో కూడా దాదాపు యిలాగే ప్రార్థించిన వ్యక్తిని మనం చూస్తాం. యేసు ప్రభువుతో పాటు సిలువవేయబడిన దొంగలలో ఒకడు ఈ రీతిగనే **'యేసూ! నీవు నీ రాజ్యములోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసుకో అని ప్రార్థించాడు'** (లూకా 23:42).

వెంటనే ప్రభువు అతని ప్రార్థనకు స్పందించి! **'నేడు నీవు నాతో కూడ పరదైసులో వుందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నానని'** హామి యిచ్చాడు (లూకా 23:43). నీ జీవిత కాలమంతా 'ఎన్నెన్నో దుష్టకార్యాలు చేసావ్!. హత్యలు చేసావ్. దోపిడీలు చేశావ్. తీరా యిప్పుడు నీ మరణానికి ముందు నన్ను ఆశ్రయిస్తే సరిపోతుందా? అందులో నీవు బాప్తీస్మము కూడ పొందలేదు. కొన్ని క్షణాల క్రితం యింకొక దొంగతో కలిసి నన్ను దూషించావ్ కూడా. నీవు మారావని ఎలా నమ్మడం?' అని ఆయన వాని ఆక్షేపించలేదు, ప్రశ్నించనూలేదు. ఎందుకంటే ఆయన కృపామయుడు, ప్రేమామయుడు, జాలిగలిగిన దేవుడు. ఆయన కృప సముద్రము కంటె లోతైనది ఆయన ప్రేమ గగనము కంటె ఎత్తైనది. ఆయన జాలి ఆకాశమంత విశాలమైనది. యేసు ప్రభువుతో పాటు సిలువ వేయబడిన యిద్దరు దొంగలలో ఒక్కడు మాత్రమే ప్రభుని దూషించాడు అని చాలామంది అనుకుంటారు. లేదు, లేదు, యిద్దరు కూడా దూషించినట్లు వాక్యాధారాలున్నాయ్ (మత్తయి 27:44) (మార్కు 15:22). అయితే యేసుప్రభువు సిలువలో పలికిన మొదటి మాట ఏంటంటే ఆయన తనను హింసించుచున్న వారిని క్షమించుమని యేసుప్రభువు తండ్రికి చేసిన విన్నపం. ఆ మాట అతని మనోనేత్రాలను వెలిగించింది. యేసుప్రభువు నిజంగా ఎవరైవున్నారో అప్పటికప్పుడే అతడు గ్రహించి తక్షణం సంపూర్ణమైన మారుమనస్సు పొంది యేసుక్రీస్తు నిమిత్తం సిలువలో అతడొక Defence Lawyer గా మారిపోయి 'ప్రభువు తప్పిదము చేయలేదని' యింకొక దొంగతో ప్రభువు తరపున వాదించడం ప్రారంభించాడు. అతడు సిలువలో ఒక ఉజ్జీవ (Revival Speaker) ప్రసంగీకునిగా కూడా మారిపోయి యింకొక దొంగకు భోదించడం ప్రారంభించాడు. అతడు ప్రభువు పట్ల అత్యున్నతమైన ప్రేమ, ప్రభువునందు లోతైన విశ్వాసాన్ని కలిగి ఆయన తిరిగి తన రాజ్యము స్థాపించడానికి ఈ లోకానికి వస్తాడనే గొప్ప నిరీక్షణతో ఆయనను రారాజుగా, పరలోకరాజుగా, లోకరక్షకునిగా గుర్తించి తనకు ఆయన రాజ్యములో ప్రవేశము దయచేయమని వేడుకొంటున్నాడు. హల్లెలూయా! (లూకా 23:39-43).

ప్రియనేస్తమా! నీ జీవితంలో యేసుప్రభుని దైవత్వాన్ని, ఆయన కృపను, జాలిని గ్రహించావా? తనయందు విశ్వాసముంచే వారికి ఆయన ఉచితంగా అనుగ్రహించే క్షమాభిక్షను పొందుకున్నావా?

చాలాసార్లు మనం కష్టాలలో వున్నప్పుడు ఆయన మనలను మరచిపోయాడనే తలపోస్తుంటాం. నేను కూడా ఒకప్పుడు భయంకరమైన వేదనలో, శ్రమలో వున్నప్పుడు అలా తలపోసి దేవుని సన్నిధిలో 'ప్రభువా! ఎందుకో ఏమోగాని ఈ మధ్య నీవు నన్ను పూర్తిగా మరచిపోయావ్. నన్ను విస్మరించావ్' అని నిందాపూర్వకంగా పలికినప్పుడు ఆయన నాతో ఏమన్నాడో తెలుసా?

'నేను నిన్ను మరచిపోవడమా?!, నీవు నా చేత ఏర్పరచబడిన పాత్రవు, నా చేతిలోని సాధనానివి, నేను నిన్ను మరచి పోజాలను. I can not forget you. It is impossible' అన్నాడు. ఆ సందర్భంలో క్రింది వాక్యం ద్వారా నాతో వ్యక్తిగతంగా మాట్లాడాడు.

**"యాకోబూ, ఇశ్రాయేలూ; వీటిని జ్ఞాపకము చేసికొనుము నీవు నా సేవకుడవు నేను నిన్ను నిర్మించితిని. ఇశ్రాయేలూ, నీవు నాకు సేవకుడవై యున్నావు <u>నేను నిన్ను మరచిపోజాలను</u>"** (యెషయా 44:21).

నిన్ను మరచిపోనులే అని ఆయన నాతో పలకలేదు. నిన్ను మరచిపోకుండ వుండడానికి ప్రయత్నిస్తానులే అని కూడ పలకలేదు. అయితే **<u>'నేను నిన్ను మరచిపోజాలను'</u>** అని పలికాడు. హల్లెలూయా! దేవునికి స్తోత్రం!.

మనుష్యులకు సైతం తాము ప్రేమించిన వారిని మరచిపోవడం కొన్నిసార్లు బహు అసాధ్యమైన విషయంగా వుంటుంది. కొన్నేళ్ల క్రితం నేను చికాగో పట్టణంలో ఇండియా నుండి వెళ్లిన వొక డాక్టర్‌ను కలుసుకున్నాను. ఇండియాలో యింకా అన్యులుగా వుండిన అతని తలిదండ్రులకు నేనే బాప్తిస్మమిచ్చివుంటిని. అతని భార్య అతడు అమెరికాలో డాక్టర్‌గా పనిచేయుటకు కావలసిన అర్హత పరిక్ష పాస్‌కాలేనందున అతనికి విడాకులిచ్చి ఇండియాకు వచ్చి హైదరాబాద్‌లోని వొకపెద్ద చర్చిలో మరొకని వివాహం చేసుకొని తిరిగి అమెరికాకు వచ్చింది.

ఈ దెబ్బతో అతడు దాదాపు పిచ్చివానిలా అయి 40 రోజులు అన్నపానాలు మానివేసి అస్థిపంజరంవలె తయారయ్యాడు. ఇండియాలోని అతని తండ్రి అభ్యర్థనపై నేనతని చికాగోలో కలసి ఓదార్చి ద్రవ పదార్థములతో ప్రాణాలు నిలుపుకుంటున్న అతన్ని అతి కష్టం మీద వాక్యం చెప్పి, ప్రార్థించి ఓదార్చి వొప్పించి వొక హోటల్‌కు తీసుకొని వెళ్లి అతి బలవంతం మీద అతనితో కొద్దిగా భోజనం చేయించగలిగాను. అతడు హోటల్ బిల్లు తానే కట్టాలని పట్టుబట్టి తన పర్సుతీయగానే అందులో నుండి అతని మాజీ భార్య ఫోటో బయట పడింది. దాన్నెంతో అప్యాయంగా తడిమి చూస్తున్న అతన్ని చూస్తూ 'ఇంకా నీవామెను మరచిపోలేకున్నావా?' అని గద్దిస్తున్నట్లుగా నేనతన్ని ప్రశ్నించగా అతడు 'ఆమె నన్ను విడిచి వెళ్లిపోయినా నేను మాత్రం ఆమెను ఎంత మాత్రం మరువలేకున్నాను బ్రదర్' అన్నాడు వెక్కి వెక్కి ఏడుస్తూ. నేను అప్రతిభున్నైపోయాను.

తనవారు ఎటువంటి వారైనా వారిని మరచిపోవడం ఆయనకు చేతకాదు. అందుకే ఆయన ఈలాగున సెలవిస్తున్నాడు. **"ఎఫ్రాయిము, నాకిష్టమైన కుమారుడా? నాకు ముద్దు బిడ్డా? నేనతనికి విరోధముగ మాటలాడునప్పుడెల్ల అతని జ్ఞాపకము నన్ను విడువకున్నది, అతని గూర్చి నా కడుపులో చాలా వేదనగా నున్నది, తప్పక నేనతని కరుణింతును; ఇదే యెహోవా వాక్కు"** (యిర్మియా 31:20).

మనం మన శ్రమలనుబట్టి, కష్ట పరిస్థితులనుబట్టి దేవుడు మనలను మరచిపోయాడని కొన్నిసార్లు తలపోయవచ్చును. కానీ దేవుడు మనలను ఎంతమాత్రం మరువడు, విడువడు, కృపచూపక మానడు! **'అయితే సీయోను-యెహోవా నన్ను విడిచిపెట్టి యున్నాడు. ప్రభువు నన్ను మరచియున్నాడని అనుకొనుచున్నది. స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండ తన చంటిపిల్లను మరచునా? వారైన మరచుదురు గాని నేను నిన్ను మరువను. చూడుము నా యరచేతులమీదనే నిన్ను చెక్కియున్నాను. నీ ప్రాకారములు నిత్యము నాయెదుట నున్నవి'** (యెషయా 49 : 14-16).

అయితే మనలను మరచిపోకుండ మన ఆపత్తులో, విపత్తులోని మనలను జ్ఞాపకం చేసుకుంటున్న దేవుని మనం నిత్యం స్మరించుకుంటున్నామా? ఐగుప్తు దాస్యత్వము నుండి తమను తప్పించి ఎఱ్ఱ సముద్రమును చీల్చి వారిని సంరక్షించిన దేవుని కీర్తిని వారు గానము చేసినప్పటికినీ ఇశ్రాయేలీయులు వెను వెంటనే ఆ అద్భుత సూచక క్రియలన్ని మరచిపోయారు. చివరికి వారు తమ దేవుని విస్మరించి పోతపోసిన దూడ యొక్క విగ్రహానికి మ్రొక్కి పూజించడం ప్రారంభించారు. చివరికి తమ దేవునినే మరచిపోయారు.

**'ఐగుప్తులో మా పితరులు నీ అద్భుతములను గ్రహింపక యుండిరి. నీ కృపాబాహుళ్యమును జ్ఞాపకమునకు తెచ్చుకొనక యుండిరి. సముద్రము నొద్ద ఎఱ్ఱసముద్రమునొద్ద వారు తిరుగు బాటు చేసిరి'** (కీర్తన 106:7). **"ఆయన ఎఱ్ఱసముద్రమును గద్దింపగా అది ఆరిపోయెను..... అప్పుడు వారు ఆయన మాటలు నమ్మిరి. ఆయనే కీర్తిగానము చేసిరి"** (కీర్తన 106:9-12).

**'అయినను వారు ఆయన కార్యములను వెంటనే మరచి పోయిరి. ఆయన ఆలోచన కొరకు కనిపెట్టుకొనకపోయిరి'** (కీర్తన 106:13).

**'ఐగుప్తులో గొప్ప కార్యములను హాము దేశములో ఆశ్చర్యకార్యములను ఎఱ్ఱసముద్రమునొద్ద భయము పుట్టించు క్రియలను చేసిన తమ రక్షకుడైన దేవుని మరచిపోయిరి'** (కీర్తన 106:21,22).

మనలను మరువని మన గొప్ప దేవుని కృపలను నిరంతరం గుర్తుచేసుకొంటూ ఆయనను సంస్తుతించుటకు మనము బద్ధులమైయున్నాం. 'నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని' ప్రభురాత్రి భోజన సంస్కార విధిని మనకు నియమించిన మన ప్రభుని నిరంతరం గుర్తు చేసుకొంటూ ఆయన ప్రేమ, జాలి, దయ, కరుణను, ఉచితంగా మనకనుగ్రహించిన రక్షణను బట్టి కృతజ్ఞులమై రక్షణపాత్రను ఎత్తికొని దేవుని స్తుతించుచు మన ఆత్మీయ జీవితంలో ముందుకు సాగిపోతూ ఆయన రెండవ రాకడ నిమిత్తం సంసిద్ధులమై సదా సిద్ధపడి వుందాం. ప్రభువు త్వరగా వచ్చుచున్నాడు. అయినను హల్లెలూయా! హల్లెలూయా! ఆమెన్!

**"నా ప్రాణమా, యెహోవా సన్నుతించుము. నా అంతరంగమునందున్న సమస్తమా, ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము. ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము"** (కీర్తన 103:1-2).

## శుభసందేశ పరిచర్య వార్తలు, విశేషాలు

ఈ నెల కేవలం క్రిస్మస్, నూతన సంవత్సర సందర్భాలలో మన వితరన కార్యక్రమ ఫోటోలు మాత్రం ప్రకటించగలిగాము.

(గమనిక : స్థలాభావాన్ని బట్టి ఈ సంచికలో ప్రచురించబడవలసిన మణిపూర్, మధిర మహాసభల రిపోర్టు, ఫోటోలు వచ్చే సంచికలో ప్రచురించబడ్తాయ్ - ఎడిటర్)




# దైవజనుని స్వగతం



2010 జనవరి All Night Prayer నిమిత్తం, ఈ సంవత్సరంలో ఎల్షద్దాయ్ సంఘసభ్యుల నిమిత్తం House of Hope లోని అనాధబిడ్డల నిమిత్తం Good News Messengers 12 రకాల పరిచర్యల నిమిత్తం, సభల నిమిత్తం అద్భుతఘడియ T.V. కార్యక్రమ ప్రేక్షకుల నిమిత్తం, అద్భుతఘడియ పత్రికా పాఠకుల నిమిత్తం, శుభసందేశ సభల నిమిత్తం, అనుదినం ఫోన్లు చేసి తమ బాధల నిమిత్తం ప్రార్ధన చేయమని వేడుకొనే వందలాదిమంది నిమిత్తం క్రొత్త సంవత్సరం మన అందరి మీద కురిపించ బడాల్సిన ఆశీర్వాదాల నిమిత్తం ప్రభుని వేడుకోవడం ప్రారంభించాను. అర్ధరాత్రి దాటిపోయింది. ప్రార్థిస్తూనే వున్నాను. దేవుని సన్నిధిలో గడుపుతూనే వున్నాను. ఆకలిదప్పులు లేవు. దేవుని ఆత్మ నన్ను ప్రత్యేకమైన రీతిలో నన్నాదరించగా నా ఆత్మలో లావా వలె, అగ్నివలె ఏదో ముండుచున్నట్లు గ్రహించాను. అలాగే 72 గంటలు ఏకధాటిగా గడచిపోయాయ్. కంటి మీద కునుకురాలేదు. ఆత్మ మండుతూనే వుంది.

గుండెలో విపరీతంగా నొప్పి బయల్దేరింది. చనిపోతున్నానేమో అనిపించింది. Blood Sugar చూస్తే 580 దాటిపోయింది. నా భార్య చాలా భయపడింది. రేపు All Night Prayer లో మీరు రాత్రింబగళ్లూ మేల్కొని వుండాలి. కనీసం వొక గంటైనా విశ్రమించండి అని నిద్ర మాత్రలిచ్చినా నిద్ర రాలేదు. నేనేం చేయను?

2010 జనవరి 9వ తేది All Night Prayer రోజు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు గాఢంగా నిద్రపోయి లేచి ఆ All Night Prayer లో మహాద్భుత సాక్ష్యాలు విన్నాను. మధిర సభలకు యింకా అవసరమైన లక్షరూపాయల గూర్చి ఆలోచించకనే చెన్నై నుండి వచ్చి సాక్ష్యమిచ్చిన వొకరి ద్వారా దేవుడు లక్షరూపాయల కానుకను యిప్పించాడు.

నిద్రలేచిన తర్వాత నీ చేయి చూసుకొని నీ అయిదు వేళ్లు లెక్క పెట్టమన్నాడు ఆత్మ తండ్రి. అలా లెక్క పెడ్తుంటే తాను నూతన సంవత్సరంలో తన ఆశ్రితులకు, విశ్వాసులకు 2010 నూతన సంవత్సరంలో యివ్వబోయే 5 దీవెనలను ప్రకిటించాడు ప్రభువు. నోటినిండా నవ్వు - చేతినిండా డబ్బు - వొంటినిండా ఆరోగ్యం హృదయం నిండా దైవిక సమాధానం. ఆత్మ నిండా దైవాభిషేకం. ఈ 5 దీవెనలు పొందినవారు వారే ఇతరులకు ఆశీర్వాదంగా మారిపోతారు అన్నాడు పరలోకతండ్రి! (ఆది 12:1-3).

**మీరు లక్షలాదిమందికి ఆశీర్వాద కారకులుగా వుండి మీరు మీ బిడ్డలు, మీ బిడ్డల బిడ్డలు సైతం తరతరాలుగా దైవాశీస్సులు పొందే మార్గాలు - పరలోకంలో ఐశ్వర్యం కూర్చుకొనే విధానాలు.**

## అద్భుతఘడియ T.V. కార్యక్రమ స్పాన్సర్‌షిప్

అద్భుతఘడియ వొక T.V. కార్యక్రమం spansor చేస్తూ నేడే 10,000/-రూ.లు పంపి లక్షలాది మందికి దీవెన సాధనాలుగా దేవుని ప్రియ హస్తాల్లో వాడబడండి.

## అద్భుతఘడియ T.V. క్లబ్ మెంబర్‌షిప్

నేడే 'అద్భుతఘడియ' T.V. క్లబ్‌మెంబర్స్‌గాచేరి ప్రతినెల 200/-రూ.లు, 500/-రూ.లు, 1000/-రూ.లు, లేక ఎంతైనా దేవుడు మిమ్మును ఆశీర్వదించిన కొలది పంపి విస్తరమైన దైవాశీస్సులు పొందండి.

## అద్భుతఘడియ 'యువతాపథకం' Young Partners Plan

మీ వొక్కొక్క బిడ్డను మన పరిచర్య నిమిత్తం 2000/-రూ.లు, (500/-రూ.ల చొప్పున నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో కూడా చెల్లించవచ్చును) పంపి వారిని మన 'అద్భుతఘడియ' **Young Partners Plan** లో చేరి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోండి. వారినిమిత్తం అనుదినం ప్రార్ధనలు జరుగుతాయ్. పిల్లల 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, జన్మదినం, చదువు మొదలైన వివరాలు పంపండి.

## అద్భుతఘడియ కుటుంబ ఆశీర్వాద కేంద్రాలు

మీ కుటుంబంలో 'అద్భుతఘడియ' కుటుంబ ఆశీర్వాద కేంద్రాలు స్థాపించి కనీసం వారానికి వొకరోజైన కనీసం ఇద్దరు లేక ముగ్గురు ఇరుగుపొరుగు వారితో కలసి దైవపఠన, ప్రార్థనలు ఉచిత **A.L.S.** కోర్సుల ప్రారంభించండి. ఇలా మీ గృహంలో కూడుకొనే వారి అక్కరలు మాకు వ్రాసి పంపండి. మేం ప్రార్థిస్తాం. నేడే అప్లికేషన్ నిమిత్తం 100/-రూ.లు పంపండి.మీ చెక్కులను, డ్రాఫ్టులను Good News Messengers పేరున తీసి క్రింది అడ్రసుకు పంపండి. మీ **M.O.** లు కూడా క్రింది అడ్రస్‌కు పంపవచ్చును.


**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్, ఎల్షద్దాయ్ చర్చి, **222** కన్నావారితోట **4**వ లైన్,

గుంటూరు - **522 004**. ఇండియా. ఇతర వివరాలకు, ప్రార్థనా అక్కరలకు ఫోన్లు

**(0863) 2354536, సెల్ : 9848113886, 9959952838; 9849819094**

# మహాద్భుత సత్యసాక్ష్యాలు

## (2010 జనవరి 9 రాత్రి గుంటూరు ఎల్షద్దాయ్ చర్చిలో జరిగిన సంపూర్ణరాత్రి ప్రార్థనారాధనలో యివ్వబడిన బహిరంగ సాక్ష్యాలు

### 1. గుండెకు 20 రంధ్రాలున్నా బ్రతుకుతాడని ప్రవక్త చెప్పిన మాట నెరవేరిన అపూర్వ సంఘటన







నా పేరు దెబోరా. మేము ఖమ్మం పట్టణం నుండి వచ్చాము. అక్కడ మేము వొక తాసీల్దారు గారి భార్య ఇంట్లో కూడుకొని ప్రార్థిస్తుంటాము. వారి చెల్లి అబ్బాయికి తీవ్రమైన గుండెజబ్బు వచ్చింది. ఆ ఆరు సంవత్సరాల బాబు పేరు జాన్సన్. ఆ అబ్బాయి గుండెకు రంధ్రం ఏర్పడి గుండె కవాటాలన్నీ తీవ్రంగా దెబ్బతిని అతడు బ్రతికే పరిస్థితిలో ఎంతమాత్రం లేదని అతన్ని పరిక్షించిన హైదరాబాద్‌లోని వైద్యులు ఖరాకండిగా తేల్చిచెప్పారు. అతడు బ్రతికే అవకాశం నూటికి నూరు పాళ్లులేదని వైద్యులు చెప్పారు.

3 రోజులు స్పర్శ ఎంత మాత్రం లేకుండా శరీరమంతా blue గా (నీలివర్ణంలోనికి) మారిపోయి మరణావస్థలో వుండగా మేము ప్రవక్తయైన శాంతవర్ధన్‌గారికి ఫోన్ చేశాము. అంతకు ముందే 6 సార్లు వారు గుంటూరులో జరిపే All Night Prayer కు వెళ్లి వారి ప్రార్థనల ద్వారా మేలు పొందిన ప్రజల సాక్ష్యాలన్నీ విన్న నాకు దేవుడేర్పరచుకున్న దైవజనుడు శాంతవర్ధన్‌గారి ప్రార్థనల పట్ల నమ్మకంతో వారికి ముందే ప్రార్థనచేయమని ఫోన్‌లో అడుగగా వారు ప్రార్థించి 'ఆ అబ్బాయిని దేవుడు బ్రతికిస్తాడు. ఏం ఫర్వాలేదు' అని చెప్పారు. కానీ ఆ అబ్బాయి పరిస్థితి, వైద్యులు చెప్పిన దానిని బట్టీ మళ్లీ మేము శాంతవర్ధనయ్యగారికి ఫోన్ చేయగా ఆయన 'ఆ అబ్బాయి గుండెకు 20 రంధ్రాలున్నా ఫర్వాలేదు. మన ప్రభువుకు అసాధ్యమైంది ఏదీకూడా లేదు. ప్రభువు ఆ బిడ్డను బ్రతికిస్తున్నాడు అని చాలా గట్టిగా చెప్పారు. ఆమాటే మేము హైదరాబాద్‌లోని వైద్యులకు 'మా ప్రవక్త ఈ రీతిగా చెప్పారు. ఈ బిడ్డ బ్రతుకుతాడు' అని చెప్పగా వారు మా విశ్వాసాన్ని చూసి ఆశ్చర్యపోయారు. మేము కూడా 3 రోజులు కఠోరమైన రీతిలో ఉపవాస ప్రార్థనలు జరిగించాం.

అప్పుడే ఆ Hospital కు ప్రమాదంలో గాయపడిన 19 సంవత్సరాల కుర్రవాడు తీసుకొనిరాబడి అక్కడ మరణించాడు. దేవుడు ఆశ్చర్యకరంగా అక్కడి డాక్టర్ల కొక తలంపు యివ్వగా వారు ఆ చనిపోయిన తలిదండ్రుల నొప్పించి వారు ఆచనిపోయిన యువకుని గుండె కవాటాలు తీసి కేవలం వొక ప్రయోగంగా ఈ 6 సంాల బిడ్డకు వేయగా ఆపరేషన్ జయప్రదమై ఈ బిడ్డ బ్రతికాడు. ఈ రోజు ఆ బిడ్డను సజీవంగా యిక్కడికి మేమీరోజు తీసుకొనివచ్చి మేము సాక్ష్యమిస్తున్నామంటే అది కేవలం మనకు దేవుడిచ్చిన ప్రవక్త శాంతవర్ధన్‌గారి ద్వారా ప్రభువు పలికించి ప్రభువే ఈ బాలుని పట్ల జరిగించి మహా గొప్ప అద్భుతమని దృఢంగా సాక్ష్యమిస్తున్నాం. ఇదొక అద్భుతమని వైద్యులు కూడా అంగీకరించారు. వీరిని ఇంటర్వ్యూ చేసిన న్యూస్ ఛానెల్స్ పత్రికల వారితో కూడా ఈ కుటుంబం వారు అదే సాక్ష్యాన్ని చెబుతున్నారు. దేవునికి స్తోత్రం. ఆయనకే మహిమ! బిడ్డకోసం ప్రార్థించి ప్రవచన వాక్కు చెప్పిన ప్రవక్త శాంతవర్ధన్‌గారికి అనేకానేక వందనాలు. – శ్రీమతి దెబోరా, ఖమ్మం.

### 2. నెరవేరిన దైవజనులు శాంతవర్ధన్‌గారి ప్రవచనాత్మక ప్రార్థనాశీస్సులు- కృతజ్ఞతా కానుక



నేను ముందే యిక్కడ బహిరంగ సాక్ష్యమిచ్చాను. నా వ్యాపారంలో సమస్తం కోల్పోయిన స్థితిలో చెన్నై నుండీ నేనిక్కడకు All Night Prayer కు వంటరిగా వచ్చి నా దుస్థితిని శాంతవర్ధన్‌గారికి వారి సతీమణికి కన్నీళ్లతో వివరించగా వారు నన్నెంతో ఓదార్చి, ఆదరించి దేవుడు తిరిగి మిమ్మును లేవనెత్తుతాడు సహాయం చేస్తాడని ధైర్యం చెప్పి పంపారు. All Night Prayer లో పాల్గొన్న నాకు పరలోకమే దిగివచ్చినట్లనిపించింది. రెండవసారి All Night Prayer కు రావడానికి దేవుడు నాకొక కారును ప్రసాదించాడు. సింగపూర్‌లో వ్యాపారం చేసేటప్పుడు నాకు అయిదారు కార్లుండేవి. అన్నీ కోల్పోయి అన్యుల నుండి రక్షింపబడి యేసును నమ్ముకొని చెన్నైలోని అనేకమంది గొప్ప గొప్ప భక్తులతో ప్రార్థనలు చేయించుకున్నాను. కానీ సమస్యలు ఎక్కువై ఏ ఫలితము లేక వత్తిడి ఎక్కువైన సందర్భంలో యిక బ్రదకడం వ్యర్థమనిపించింది. అటువంటి సందర్భంలో దేవుడు Guntur All Night Prayer కు నన్ను నడిపించాడు. రెండవసారి నా సతీమణితో వచ్చాను. మూడవసారి ప్రభువు నాకొక కారు ప్రసాదించగా అందులో నా ఇరువురు అవివాహితులైన కుమార్తెలను కూడా తీసుకొనివచ్చాను. నా పెద్ద కుమార్తె ఇండియాలో MBBS చేసి M.S. లండన్‌లో చేసింది. నా ఇద్దరు కుమార్తెల కింకా పెళ్లికాలేదు. కట్నం లక్షలాది రూపాయలు అడుగుతున్నారందరూ నా గత స్థితిని దృష్టిలో వుంచుకొని.

ఇటువంటి పరిస్థితులలో మా ఇద్దరు కుమార్తెలను వెంటబెట్టుకొని 3వ సారి All Night Prayer కు చెన్నై నుండీ గుంటూరుకు వచ్చాను. శాంతవర్ధన్‌గారు ప్రార్థించి మా ఇద్దరు కుమార్తెలకూ పైసా కట్నం కూడా ఆశించని వరులను దేవుడు మీకు అనుగ్రహిస్తున్నాడు. వచ్చే

నెలలోనే మీ పెద్ద కుమార్తె వివాహం అయిపోతుందని ప్రకటించారు. అలాగే నా పెద్ద కుమార్తెను వొక పెద్ద డాక్టరు గారు రాయవెల్లూరు నుండీ వచ్చి ఏ కట్నకానుకలు ఆశించక పెళ్లి చేసుకుంటామన్నారు. ఇదెంతో మేమెంత మాత్రం నమ్మలేని మహాద్భుత విషయం. అందుకే శాంతవర్ధన్ దంపతులను నేను అభ్యర్ధించి చెన్నైకు రప్పించి Grand 5star హోటల్లో మా కుమార్తె వివాహం వారి ద్వారానే జరిపింపచేశాను. కానా వివాహానికి యేసు ప్రభు వొచ్చి జరిపించినట్లే అనిపించింది మాకు వారి రాకతో.

ఇప్పుడు నా కుమార్తెను, అల్లుడిని వెంటబెట్టుకొని శాంతవర్ధన్ దంపతులకు నూతన వస్త్రాలు, వారి పరిచర్యకై లక్షరూపాయలు కానుకను యివ్వడానికి వచ్చాను. ఇప్పుడు నా పెద్ద కుమార్తె డా॥ పద్మ కూడా సాక్ష్యమిస్తుంది.

## 3. డా॥ పద్మా సాక్ష్యం



Praise the Lord. నేను శాంతవర్ధన్‌గారిని అంకుల్ అనిపిలుస్తాను. వారెంతో ప్రేమతో మమ్ములను ఆదరించి ప్రార్ధించారు. నాకు పలు దేశాల నుండి పెద్ద పెద్ద సంబంధాలు మెడికల్ ఫీల్డు నుండి, I.T. పీల్డు నుండీ వస్తున్నప్పటికీ అందరిదృష్టి మా ఆస్తిపైకి వుండేది కానీ శాంతవర్ధన్‌గారు నన్ను దీవించి వచ్చేనెలలోనే నీకు ఏ కట్న కానుకలు ఆశించని వరునితో పెండ్లై పోతుందని చెప్పారు. అదేరీతిగా వొక మంచి వరుడు డా॥ సగాయ్ గారొచ్చి నన్ను వివాహమాడారు. శాంతవర్ధన్ దంపతుల చేతుల మీదుగా నా వివాహం జరిగింది. అదేరీతిగా వొక నెల తేడాతో మా చెల్లి వివాహం కూడా ఏకట్నకానుకలు ఆశించని వ్యక్తితో జరిగిపోతుందని శాంతవర్ధన్‌గారు చెప్పారు. వారు చెప్పినట్లే వొక నెలకంతా మా చెల్లి వివాహం కుదిరి వొక Chemical ఇంజనీర్ వొక పైసా కట్నం తీసుకోకుండా ఆమెను పెళ్లిచోసుకోవడానికి ముందుకువచ్చారు. దేవునికే మహిమ. శాంతవర్ధన్ అంకుల్ దంపతులను దేవుడు యింకా, యింకా యిటువంటి మహాద్భుతాలను తన ద్వారా జరిగించడానికి వారికి నిండు ఆయురారోగ్యాలు దయచేయాలని మనసారా దేవుని ప్రార్ధిస్తున్నాం. – శ్రీ జాన్ రమణారావ్ (చెన్నై), డా॥ పద్మ, డా॥ సగాయ్ దంపతులు (వెల్లూర్)



## 4. దైవజనులు శాంతవర్ధన్‌గారు ఇండియాలో ప్రార్ధించగా లండన్‌లోని మా కుమారుడు స్వస్థపరచబడ్డాడు

మేమిదే మొదటిసారి గుంటూరులో శాంతవర్ధన్‌గారు జరిపిస్తున్న All Night Prayer కు రావడము. లండన్‌లో వున్న మా కుమారుడు తీవ్రమైన నడుము నొప్పితో భాదపడుచుండగా పోయిన ఆదివారం మేము గుంటూరు ఎల్షద్దాయ్ చర్చికి వచ్చి ప్రార్ధన చేయించుకోగా ఆశ్చర్యకరంగా దేవుడు లండన్‌లోని మా కుమారునికి తక్షణ స్వస్థత దయచేశాడు. అలాగే B.Tech చదివిన మా కుమార్తెకు కూడా Job దయచేశాడు. దేవుడు చేసిన ఈ మేళ్లనుబట్టీ మేము T.V. కార్యక్రమాన్ని Spansor చేస్తున్నాం. – శ్రీ చంద్రశేఖర్ దంపతులు, రాజమండ్రి.

## 5. అద్భుత స్వస్థత – అన్యునికి రక్షణ



నేను హిందూ బ్రాహ్మణ కుటుంబం నుండీ వచ్చాను. మా సహోదరీలు శాంతవర్ధన్‌గారి All Night Prayer కు వెళ్తారు. నాకడుపులో చిల్ల ప్రేవు (Appendix) బ్రద్దలై 3 రోజులు మరణంలో పోరాడాను. అందరూ బ్రతకడనుకున్నారు. మా సహోదరీలు శాంతవర్ధన్ గారికి పరిస్థితి చెప్పి ప్రార్ధన చేయించుకోగా దేవుడు కృప చూపి మీ అన్నను బ్రతికిస్తున్నాడు. భయపడవద్దని ఆయన సెలవిచ్చారు. అదేరీతిగా యేసయ్య వారి ప్రార్ధన ద్వారా నన్ను మరణం నుండీ తప్పించి రక్షించాడు. ఫలితంగా యేసుప్రభుని ఎంతమాత్రం నమ్మని నా భార్యకూడా యేసుప్రభుని మహిమచూచి ఈరోజు శాంతవర్ధన్ గారిద్వారా బాప్తిస్మం పొందడానికి వచ్చింది. నేనిక నన్ను బ్రతికించిన యేసయ్య కొరకు శేషజీవితం జీవించనిశ్చయించుకున్నాను. – శ్రీ శ్యాంబాబు, హైదరాబాద్.



## 6. పోయిన వస్తువులు దొరికాయ్

All Night Prayer కు రావడం వలన నా జీవితంలో అద్భుతం జరిగింది. నా బస్సు పాసును, సెల్‌ఫోన్‌ను 10 వేల రూపాయల cashను బస్‌లో పారేసుకున్నాను. ప్రార్ధన చేయించుకొని మళ్లీ వెళ్లి చూస్తే అదే బస్‌లో అవి చెక్కు చెదరకుండా నాకు దొరికాయ్. – శ్రీమతి కుమారి, విజయవాడ.

## 7. నాకు జీవనోపాధి – నా భర్తకు ప్రాణం ప్రభువిచ్చాడు



నేనెంతో క్లిష్టమైన ఆర్ధిక పరిస్థితిలో All Night Prayer కు మా ఇంటికి దగ్గర్లో ప్రార్ధనలు చేసే టీచర్ దంపతులు నిర్మల, రవి సూచన మేరకు వచ్చి శాంతవర్ధన్ గారితో ప్రార్ధన చేయించుకున్నాను. ఫలితంగా మా గ్రామంలో నేను చిన్న Hotel పెట్టుకోగలిగాను. నా భర్త తీవ్రంగా జబ్బుపడితే ఆయనను ఆస్పత్రికి తీసికెళ్లగా ఆయన ప్రేగులలో రక్త స్రావమవుతోంది. ఆయనకు తక్షణం ఆపరేషన్ అవసరమని వైద్యులు చెప్పారు. పేదరాలిని, దిక్కుతోచని స్థితిలో శాంతవర్ధన్ గారికి ఫోన్

చేయగా వారు ప్రార్థించి 'నీభర్తను యేసయ్యముద్దున్నాడు. ఆపరేషన్‌తో పనిలేదు' అని చెప్పారు. అలాగే తిరిగి డాక్టర్ల వద్దకు నా భర్తను తీసుకొని పోగా వారు మరొక మారు ఆయనను పరిక్షించి ఆపరేషన్ అక్కరలేదు. మందులు చాలు అని ఇంటికి పంపివేశారు.

ఈ అద్భుతాన్ని బట్టి వొకప్పుడు ఎంతో విగ్రహారాధికురాలైన నేను యేసుప్రభుని నమ్ముకొని ఈరోజు శాంతవర్ధన్ గారి చేతిమీద బాప్తిస్మం తీసుకుంటున్నాను. ఆయన మాట ఏదైనా నెరవేర్తుంది. ఆయనలో దేవుడున్నాడు. – శ్రీమతి ఉమాఛౌదరి, రేవేంద్రపాడు.

## 8. అద్భుతమైన రీతిలో ఉద్యోగ దీవెన – రక్షణ



అన్యురాలనైన నాకు యేసయ్యే వొక కొడుకునిచ్చాడు. అతడికి 'ప్రభు' అని పేరు పెట్టుకున్నాను. మా ఇంట్లో అక్క చెల్లెలందరిలో నేనే చిన్న దాన్ని. అందరూ నన్ను నాకుమారునికి 'ప్రభు' అని పేరు పెట్టుకున్నందుకు గేలిచేశారు. బొట్టు పెట్టుకోనందుకు నన్నెంతో తూలనాడేవారు అయితే మీరందరూ నన్ను వెలివేసినా నేను మాత్రం యేసుప్రభుని వదలిపెట్టనని వారికి స్పష్టంగా చెప్పాను. మా అక్క మల్లీశ్వరి పిల్లలు పెద్ద చదువులు చదివినా వారిక ఉద్యోగాలు రాక ఉండూర్లో ముఖాలు చూపలేక హైదరాబాద్‌లో నిరుద్యోగులుగా బ్రతకలేక ఎంతో బాధపడేవారు .

మా అక్క మల్లీశ్వరి కొడుకుకు నేను వాక్యం చెప్పి ఓదార్చి 'నేను నమ్ముకున్న యేసుప్రభుని నీవుకూడా నమ్ముకుంటే ఆయన నిన్ను రక్షిస్తాడు. నీకు ఉద్యోగం కూడా దొరుకుతుందని చెప్పినప్పుడు ఆ బిడ్డ నెలరోజులు మాతో వున్నప్పుడు నేను కన్నీళ్లతో ప్రార్థించాను.

నేను ఆ బిడ్డను శాంతవర్ధన్‌గారి దగ్గరకు తీసుకొని వచ్చి ప్రార్ధన చేయించగా వారు ప్రార్థించి దేవుడు నీకు మంచి ఉద్యోగమిస్తున్నాడు పో అని ప్రకటించారు. ముందు 10 వేల రూపాయల ఉద్యోగానికి ఇంటర్వ్యూకు పోయినా ఉద్యోగం రాలేదు. కానీ శాంతవర్ధన్‌గారి ప్రార్ధన వలన ఆ బిడ్డను దేవుడు సూడాన్‌దేశంలో నెలకు 50 వేల రూ॥ల ఉద్యోగం దయచేశాడు. రాష్ట్రంలో బంద్‌ల వలన విమానమెక్కడేమో అనుకున్నాము. కానీ క్రిస్మస్ రోజు బంద్ సడలించడంతో ఆరోజు మేమందరమూ హైదరాబాద్‌లో Airport కు వెళ్లి అతన్ని సాగనంపగలిగాం.

ఆ దూర దేశానికి, తెలియని దేశానికి వెళ్లడానికి చాలా భయపడి ఆ బిడ్డ వచ్చి శాంతవర్ధన్‌గారికి మొరపెట్టగా ఆయన ఆ బిడ్డకు ధైర్యంచెప్పి 'నీవు వొంటరిగా వెళ్లడం లేదు. ప్రభువు కూడా నీతో వస్తున్నాడు పో' అని ప్రార్థించి పంపారు. అలాగే అతడు సూడన్‌కు బైబిల్‌ను, శాంతవర్ధన్ అయ్యగారి కేలండర్‌ను తీసుకొని ఆ దేశంలో అడుగుపెట్టగనే ఉచితంగా పెద్ద ఇల్లు, కారు అన్ని సమకూర్చి సహాయపడటానికి మనదేశీయులను కూడా అక్కడేర్పరచి దీవిస్తూన్నాడని ఆ బిడ్డ అనేక సాక్ష్యాలు ఫోన్‌లో అక్కడ నుండి చెబుతుండగా మేము దేవుని మహిమపరుస్తున్నాం. ప్రార్థించిన అయ్యగారికి వందనాలు. – శ్రీమతి పద్మా ఛౌదరి, గుంటూరు.

## 9. శాంతవర్ధన్‌గారి ప్రార్ధన ద్వారా దేవుడొక మంచి రెండంతస్థుల గృహాన్ని దయచేశాడు



శాంతవర్ధన్‌గారి ప్రార్ధన ద్వారా దేవుడు నాకొక మంచి గృహాన్ని దయచేశాడు. చేతిలో పదిలక్షలే వున్నా కేవలం వారి ప్రార్ధనల వలన నా పరలోకపు తండ్రి నాకు దాదాపు పాతికలక్షలు విలువచేసే రెండస్థులు గల మంచి పెద్ద గృహాన్ని నాకు దయచేశాడు. తన స్వంత సహోదరి వలె నన్ను ఎంతో మన్ననచేసి భారముతో ప్రార్థించే దైవజనులు శాంతవర్ధన్‌గారి T.V. కార్యక్రమాన్ని స్పాన్సర్ చేస్తున్నాను.

– శ్రీమతి ఝాన్సీ, భీమవరం.

## 10. T.V. కార్యక్రమానికి Sponsor చేయడానికి వస్తుండగా దీవెన



నేను బ్యాంక్ ఆఫీసర్‌ను. శాంతవర్ధన్‌గారి T.V. కార్యక్రమాన్ని స్పాన్సర్ చేయాలని అనుకొని కార్‌లో డబ్బు తీసుకొని వస్తుండగానే నాకు ఫోన్‌వచ్చింది. ఎంతోకాలంగా ఆశలు వదిలేసుకున్న ఆస్తిని వారేవచ్చి నాకు రిజిస్ట్రేషన్ చేసిస్తామని చెప్పారు. నేను చాలా ఆశ్చర్యపోయాను. నా భార్యనిష్టగల హిందూ బ్రాహ్మణ కుటుంబం నుండీ వచ్చినా శాంతవర్ధన్‌గారి ద్వారా బాప్తిస్మం పొంది తన ప్రార్ధనల ద్వారా తీవ్రమైన గుండెజబ్బుగల నన్ను బ్రతికించుకొంది. ఆత్మలో ఎంతో తీవ్రత గలదై దేవుని సేవిస్తోంది. మా బాబుకు తీవ్రంగా 104 డిగ్రీలు జ్వరం వచ్చినా నేను పనిచేసే వేరే వూరుకు వెళ్లాల్సివచ్చింది. నా భార్య శాంతవర్ధన్‌గారికి ఫోన్ చేసి ప్రార్ధన చేయించుకొంది. నేను సాయంత్రం ఇంటికి వచ్చేలోపుగా మా బాబుకు బాగైతే stage fear విడిచి నేను సాక్ష్యం చెబుతామనుకున్నాను. బాబుకు బాగైనందున వచ్చి సాక్ష్యమిస్తున్నాను. – మణికుమార్, విజయవాడ.

**గమనిక : స్థలాభావం వలన యివ్వబడిన అన్నిసాక్ష్యాలు ప్రచురించలేకపోతున్నందుకై విచారిస్తున్నాం – ఎడిటర్.**



బిషప్ డా॥ M.S.శాంతవర్ధన్ గారు

# శక్తిచేతకాదు బలము చేతకాదు

"శక్తి చేతనైనను బలముచేతనైనను కాక నా ఆత్మ చేతనే ఈ పని జరుగునని
సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను." – *జెకర్యా 4:7.*

## అనుభవ సాక్ష్యాలతో కూడిన దైవసందేశం
## కెనడాదేశయాత్ర III

నేను కెనడా దేశానికి చాలాసార్లు వెళ్లాను. అమెరికా వెళ్లినప్పుడంతా కెనడాకు కూడా తప్పనిసరిగా వెళ్లేవాన్ని. సూజన్ తర్వాత భర్తతో కలసి వుందని, తన చిన్న కూతురుతో కూడా వుందని విని చాలా సంతోషపడ్డాను. పెద్ద కూతురు ప్రభువు నంగీకరించింతర్వాత ఆమెకు 3సార్లు సర్జరీ జరిగిందని పూర్తిగా లోకంతో మమేకమయ్యే జీవితాన్ని వదలి వివాహం లేకుండా ప్రభునిలో మాత్రం స్థిరంగా వుందని విని సంతోషపడ్డాను.

దేవుడు మనలో అంతర్గతంగా రహస్యంగా దాగి మనలను ప్రలోభపెట్టి మనలను మరణంవేపు ఈడ్చే ప్రలోభాలు, మనలోని అహం (EGO) మనలను వదలిపోయే వరకు మనలను శ్రమల ద్వార ఉతికి ఆరేస్తాడేమో మైల బట్టలు ఉతికి శుభ్రంచేసి నీళ్లలో జాడించి ఆరేసి సలసలా కాగే ఇస్త్రీ పెట్టెతో ముడతలు పోయి చక్కగా ధరించడానికి సిద్ధంచేసిన బట్టల వలె తీర్చిదిద్ది మనలను సరియైన రూపులో దేవుడు తిరిగి వాడుకొనే పాత్రగా మారేలా వొక ప్రక్రియ మన జీవితంలో జరిగిస్తాడేమో అనిపిస్తుందినాకు. శోధనకు గురయ్యే వరకు మనలో అంతర్లీనంగా ఎక్కడో దాగి వున్న అహాన్ని, అపవిత్రతను మనం గుర్తించలేం. మనలను గూర్చి యితరులు ప్రశంసిస్తే మనం ఎంతో పొంగిపోతాం. మనలను గూర్చి మనకిష్టంలేని వొక వాస్తవాన్ని యితరులు మాట్లాడినా మనం కోపావేశాలలో వూగిపోతాం. వాళ్లతో సంబంధాలన్ని కటీఫ్ చేసుకోవాలనుకుంటాం. అది మానవ సహజం.

విదేశాలలో ప్రభుని అంగీకరించిన వారిని కొంత ప్రభునిలోనికి యింకా లోతుగా ఎదగచేయడానికి నేను వాక్యానుసారం యిచ్చే సలహాలు కొందరికి ఎంతమాత్రం ఇష్టముండేవికావు. నేనైతే మా కాలేజిలో నా స్టూడెంట్స్‌ను గద్దించినట్లు అక్కడకూడా త్వరపడి కొందరిని గద్దించేవాన్ని. కొందరు లోబడేవారు. కొందరు పైకి నవ్వినా తర్వాత ఫోన్‌చేసినా cut చేసేసేవారు. నా ఆప్తమిత్రుడు రసల్ మంచి మనసును జాత్యా హంకారంగల Danny విషపూరితం చేసేశాడు. పైగా నాకు తెలిసిన భారతీయున్ని రసెల్ ఇంట్లో paying guest గా పెట్టే అతడు సరిగా pay చేయక నా మర్యాద తీసేశాడు. దాంతో రసెల్ ఫోన్ నంబర్ మార్చుకొని నాకు పూర్తిగా దూరమైపోయాడు. 'మీరు మీ Indian culture ప్రకారం మాట్లాడ్తున్నారు. మా western culture ను దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలి, అనేవారు కొందరు నాతో. రెండు దేశాల cultures కాదు బైబిల్ culture ను దృష్టిలో పెట్టుకొని మాట్లాడ్తున్ననే వాన్ని వారితో నేను.

ఒక సంవత్సరం భార్యాభర్తలుగా పరిచయమైన వారు మరుసటి సంవత్సరం మాజీ భార్యాభర్తలుగా సాక్షాత్కరించేవారు. ఏ మాత్రం సిగ్గుపడకుండా 'Meet my ex.husband, Here is my present hubby' అని నాకు కొందరు స్త్రీలు తమ ప్రస్తుత, మాజీ భర్తలను కూడా నిస్సిగ్గుగా పరిచయంచేసే వారు. నేను చాలా కలవర పడేవాన్ని. దాన్నివారు చాలా చాలా simple గా తీసుకొనేవారు.

నాకోసం అమెరికాలో నిధులు ప్రోగుచేసి వొక పెద్ద వ్యవస్థను India లో నెలకొల్పడానికి వొక రిసెర్చ్ స్కాలర్ సమకట్టింది. ఆమె నన్నెంతో ప్రేమించి గౌరవించేది. కానీ ఆమె తన భర్తను పెద్ద కారణం లేకుండానే వదిలేసింది. 'అలా వదిలేసి వుండాల్సింది కాదేమో అతడు చాలా మంచివాడు' అన్నానామెతో వొకసారి. అంతే! ఆమె నాతో పూర్తిగా సంబంధ భాంధవ్యాలు త్రెంచుకొంది. అంతకుముందు ఆమె ఇండియాకొచ్చి కొన్నిరోజులు మా ఇంట్లో కూడా వుండింది.

ఇదే మా ఇండియాలో అయితే భర్తలు ఎంతో sadists గా వుండి భార్యలను యింకా కట్నం డబ్బులు తెమ్మని హింసిస్తున్నా, తన్ని తగలేస్తున్నా భార్యలు వారి కాళ్లు పట్టుకొని వేలాడ్తూ 'నన్ను విడిచి పెట్టద్దు మొర్రో' అని ఏడ్చి ఛస్తుంటారు. ఇక్కడంతా 'ఉల్టా'గా వుందే. 'హేయ్! రిచీ! నా research work కోసం నేను వేరే వేరే వూర్లు తిరగాలని వుంటుంది. కాబట్టి I propose for our seperation on mutual consent అని వొక జంట 24 గంటల్లోనే విడిపోయారు. పోనీ విడిపోయినవారు విడిపోయినట్లే వున్నారా అంటే అదీ లేదు. వారు మళ్లీ విడనాడబడిన వారిని (కొంతకాలం నిమిత్తం) చేసుకున్నారు.

నేను యేసుప్రభువు చెప్పిన క్రింది వాక్యాలను బైబిల్ నుండీ ఎత్తి చూపిస్తే వారికి ఎంతమాత్రం సహించేది కాదు.

**"కాబట్టి వారికను ఇద్దరుకాక ఏక శరీరముగా ఉన్నారు గనుక దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరుపరచకూడదని చెప్పెను. అందుకు వారు అలాగైతే పరిత్యాగ పత్రికనిచ్చి ఆమెను విడనాడుమని మోషే యెందుకు ఆజ్ఞాపించెనని వారాయనను అడుగగా ఆయన – మీ హృదయకాఠిన్యమును బట్టి మీ భార్యలను విడనాడ మోషే సెలవిచ్చెను, గాని ఆది నుండి ఆలాగు జరుగలేదు. మరియు వ్యభిచారము నిమిత్తమే, తప్ప తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లిచేసికొనువాడు వ్యభిచారము చేయుచున్నాడనియు విడనాడబడినదానిని పెండ్లి చేసికొనువాడు వ్యభిచారము చేయుచున్నాడనియు మీతో చెప్పుచున్నానని వారితోననెను. ఆయన శిష్యులు – భార్యాభర్తలకుండు సంబంధము ఇట్టిదైతే పెండ్లి చేసికొనుట యుక్తము కాదని ఆయనతో చెప్పిరి"** (మత్తయి 19:6-10)

చాలామంది Here పెళ్లిళ్లు, పెటాకులు This is all common అనేవారు. కేవలం స్వల్ప కారణాలను బట్టి విడిపోయేవారు విడనాడేవారు. విడదీసేవారు. వారి పిల్లలను తల్లి ప్రేమకో. తండ్రి ప్రేమకో దూరం చేసేవారు. కోర్టు తీర్పుననుసరించి ఏ week end కోసమో తమ పిల్లలను మాజీ భర్తల వద్దకు లేక మాజీ భార్యల వద్దకు పంపేవారు. అందుకే సరియైన తలిదండ్రుల పరిపూర్ణ ప్రేమ, పెంపకం లేని బిడ్డలు తర్వాతి జీవితంలో ఎంతో అశాంతికి గురై Gun culture ప్రభావానికి కూడా లోనయ్యేవారు. అలాంటి పిల్లలు వొకరో యిద్దరైనా అశాంతికి గురై ఇంట్లోని తుపాకి తీసికెళ్లి వారు చదివే స్కూల్లో వారి ఉపాధ్యాయులతో సహా యితర పిల్లలను పిట్టలను కాల్చినట్లు కాల్చి పడేసే వారు. ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయ్ అమెరికాలో.

ఒక ఇద్దరు చిన్న పిల్లల తల్లి Single Woman – భర్తను వదిలేసింది తాను తన ఇద్దరు పిల్లలతో జీప్‌లో పోతుండగా ఎవరో వొక black (నీగ్రో జాతీయుడు) వచ్చి తన పిల్లలను జీప్‌తో సహా kidnap చేసి తీసుకొని వెళ్లి పోయాడని చాలా లొల్లి (గోల) చేయడంతో ఆమెకు టెలివిజన్‌లో, పత్రికలలో విపరీతమైన publicity లభ్యమైంది. పోలీసులు రంగంలోనికి దిగి కిడ్నాపర్ ఊహా చిత్రాలు గీసి పిల్లల నిమిత్తం అన్వేషణ సాగించారు. నేను కూడా ఆ పిల్లల ఫోటోలు చూశాను. చాలా ముద్దులొలికే 5,6 సంవత్సరాల అబ్బాయి, అమ్మాయి. సాధారణ పౌరులు కూడా కార్లలో, గుర్రాల మీద అడవుల్లో నదీ, నదుల్లో, అన్వేషణకు బయల్దేరారు. మన దేశంలో ఎవరైనా చిన్న బిడ్డ బోరు బావిలో పడ్తే జరిగే హంగామా కన్నా ఎక్కువ హంగామా అంతా జరిగింది. చివరికి ఆ తల్లే తన యిద్దరు బిడ్డలను జీప్‌తో సహా చెరువులో త్రోసేసి హత్య చేసిందనే విషయం బయటపడింది. తన క్రొత్త boy friend తనను పెళ్లి చేసుకోవాలంటే తను తన ముందు భర్తతో తనకు కలిగిన పిల్లలను వదిలేయాలని షరతు విధించడంతో ఆమె ఆ పిల్లలను యిలా వదల్చుకొంది. తీరా పిల్లల శవాలను చెరువులో నుండీ తీసిన తర్వాత వాటిని చూచి ఆమె వెక్కి వెక్కి ఏడ్వడం ప్రారంభించింది. నా ఆత్మలో ఆమెది నటన కాదని అవి నిజమైన కన్నీళ్లే అని గ్రహించాను.

సాతాను శోధించే ఘడియ, అంటే వాడు భ్రమ పరచు ఆత్మ ద్వారా మనలను వశపరచుకొనే ఘడియ బహు భయంకరమైనది. మనం వాని వశమైపోయి ఆ సమయాన వారు ఏం చేస్తున్నామో కూడా బొత్తిగా వారికి తెలియకుండానే వాని వశమై అకృత్యాలు చేసేస్తుంటారు కొందరు. తరువాత ఆ మత్తు నుండి తేరుకొని భోరుమని విలపిస్తారు.

అటువంటి వారిని అనేక మందిని దేవుడు నాకు విదేశాల్లో కలిసేలా చేశాడు. ఎక్కువగా నన్ను దేవుడు personal evangelism లో అటువంటివారి మధ్య వాడుకున్నాడు. నాకు వారి పరిస్థితులు చూసినప్పుడు చాలా ఆశ్చర్యమయ్యేది. వారు కోరుతున్న కోరికలు సహేతుకమైనవేనా అని అనిపించేది. ఒకామె నేను ప్రసంగించగా విని ప్రభుని అంగీకరించింది. కానీ జైల్లో దీర్ఘకాల శిక్షను అనుభవిస్తున్న తన boy friend ను నేను కలసివాక్యం చెప్పాలని పట్టుబట్టింది. చివరికి జైల్లో వున్న అతన్ని పెళ్లాడింది.

అమెరికా నుండి Larry అనే దైవజనుడు వొక team ను తీసుకొని ఇండియాకు వచ్చాడు. అప్పట్లో అమెరికాలో అతని పరిచర్య చాలా గొప్పగా వుండేది. ఆయన క్రిందపని చేసే పాస్టర్లు అసిస్టెంట్లు చాలా మందే వచ్చారు. వారందరినీ groups గా చేసి చుట్టు ప్రక్కల వూళ్లకు సేవ నిమిత్తం పంపించి వారిని Coordinate చేసే భాద్యతను హైదరాబాద్ నుండి కీ॥శే॥ శ్రీ పి.డి. ప్రసాద్‌రావ్‌గారు నాకప్పగించారు. అప్పట్లో ఆయన ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో అడిషనల్ ఛీఫ్ ఇంజనీర్‌గా పనిచేసే వాడు. హిందూ వైశ్యకుటుంబం నుండీ రక్షింపబడినట్లూ ఆయన నాకు చెప్పినట్లు గుర్తు. ఆయన చాలా గొప్ప పరిపాలనాధికారి మరియు క్రైస్తవులకు ఉపకారి. ఉత్తముడు. చాలా తెలివైనవాడు. ప్రస్తుతం ఆయన కుమారుడు Samuel Raj Kumar మన దేశంలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో కూడా ఆయన బాగా పరిచర్యలో వాడబడ్తున్నాడని విన్నాను. ఆయనను మొదట్లో వారి తండ్రి కోరికపై ఆంధ్రప్రదేశ్‌లో అనేక చోట్లకు తిప్పి సభలేర్పాటుచేసి దైవ సందేశకునిగా పరిచయం చేసింది కూడా నేనే.

ఆ వచ్చిన తెల్లవారి గుంపును చూసి ప్రజలందరూ నాకెంత వచ్చి పడ్తుందో అని నోళ్లు నొక్కుకునేవారు. నిజానికి డబ్బుతో నాకే సంబంధముండేదికాదు. అంతా హైదరాబాద్ వారే చూసుకునే వారు . అలాగే Jesus Heals అని 40 మంది group ను కూడా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల నుండీ రప్పించి నా ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అనేకచోట్ల సభలేర్పాటు చేయించారు. ఫలితంగా వారు హైదరాబాద్‌లో Faith Bible College ను స్థాపించగలిగారు.

న్యూజిలాండ్ నుండి వచ్చిన బృందంలోని వొకడు వొక taperecorder బహుకరించాడు నాకు. అంతే! కానీ అమెరికా నుండీ లారీగారు తెచ్చిన బృందాన్ని గుంపులుగా విభాగించి గుంటూరు చుట్టు ప్రక్కల ప్రాంతాలకు పంపించానునేను. ఒక గుంపు వెంబడి chief co-ordinator గా నర్సరావ్‌పేటకు వెళ్లాను. వీటన్నిటినీ satallite meetings అనేవారు. చివరిగా జరిగే పెద్ద సభలలో మాత్రం నాయకుడు Lorry Huggins మాట్లాడే ఏర్పాట్లు జరిగిపోయాయ్. నేను వూరికే వుండకుండా నర్సరావ్‌పేటకు వెళ్లిన దళం వెంబడి వారిని నడిపిస్తూ వెళ్లాను. ఆ దళానికి సువార్త చెప్పడానికి అమెరికా నుండి వచ్చిన నాయకుడు అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం నుండి వచ్చిన 'డిక్‌బర్నేల్' అనే చిన్న (అప్పట్లో) భోదకుడు. అతడు నాకు చాలా మంచి మిత్రుడైపోయాడు. అతని ప్రసంగాలు నేను తెలుగులో అనువదించిన విధానం చూసి ముగ్ధుడై అతడు 18 క్యారెట్ల బంగారంతో చేసిన తన చేతి గడియారం (watch) తీసి నాకు కట్టబెట్టి నాతో ప్రార్థన చేయించుకున్నాడు. నాకోసం అతడు కూడా ప్రార్థన చేసి 'నేను పరిశుద్ధాత్మ వరాలతో బహు గొప్పగా వాడబడ్తాను భవిష్యత్తులో' అని ప్రవచనాత్మకంగా చెప్పాడు. నేను కూడా ఆయన కోసం ప్రార్థించి దేవుడు ఆయనను బహు గొప్పగా ఆశీర్వదించి లక్షలాది మందికి దీవెన సాధనంగా చేస్తాడని ఆయన నాయకత్వం క్రింద గొప్ప కార్యాలు దేవుడు చేయిస్తాడని దేవోక్తిలా సర్వసాధరణంగా పలికాను. రెండవసారి వచ్చినప్పుడు నిజంగానే దేవుడు తనకొక గొప్ప వ్యవస్థను అమెరికాలో అప్పగిస్తున్నట్లు చెప్పాడు. అది విశ్వవ్యాప్త మవుతుందని చెప్పాను. వెంటనే తన చేతికున్న ఉంగరంతీసి నాకు తొడిగాడు. తనతో నిత్యం touch లో వుండమని చెప్పాడు. కానీ నా దరిద్ర నిర్లక్ష్యం, బద్ధకం నన్ను మరొకసారి నన్ను ఆవరించి నేను వొక ఫోన్ కూడా ఆయనకు చేయలేదు. తీరా నేను మరొకసారి అమెరికాకు వెళ్లి అమెరికాలో ఆయన నిర్మించిన బ్రహ్మాండమైన Jubilee Church ఆరాధనలో పాల్గొన్నాను. మొదటిసారి ఆ Church కి వచ్చినవారెవరో లేచి నిలబడమని చెప్పారు. నేను లేచి నిలబడ్డాను. Miss. Mani Reddy చాలా దూరంలో వున్న ఆయన 'Jubilee' చర్చికి నన్ను తీసికెళ్లడానికి చాలా ప్రయాసపడింది.

నేను లేచి నిలబడగానే పాస్టర్ డికె బర్నేల్ గారు నన్ను గుర్తుపట్టి పరుగుపరుగున వచ్చి నన్ను కౌగలించుకొని స్టేజిపైకి తీసికెళ్లి వేలాది మంది తన సంఘ సభ్యులకు నన్ను పరిచయం చేసి ఎంతగానో ప్రశంసలు కురిపించాడు. నన్ను కూడా సంఘస్తులకు శుభాకాంక్షలందచేయమని కోరాడు. చర్చిలో ఆరాధన ముగిసింతర్వాత తన గదిలోనికి తీసికెళ్లి వేయి డాలర్ల చెక్కు నా చేతిలో పెట్టాడు. ఇండియా వెళ్లిన వొక అమెరికన్ సిఫారసు మేరకు ఇండియాలో చర్చిలకు, హాస్టళ్ళకు గొప్ప సహాయం అందించడానికి వొప్పందం జరిగిందని, అసలు నేను ముందుగా వచ్చివుంటే నన్నే ప్రతినిధిగా చేసి నా ద్వారా ఇండియాలో యితరులకు సహాయం అందజేసి వుండేవాన్నని యిప్పుడు already జరిగిపోయిన వొప్పందాన్ని బట్టి నా పరిచర్య కేమి సహాయం అందజేయలేని నిస్సహాయతను వ్యక్తంచేస్తూ ఎంతగానో బాధపడ్డాడు. కొన్నిసార్లు మనకు రావలసిన దీవెన ఎందుకో మరి కునికి నిద్రిస్తూ వుంటుంది. అది జీవితకాలం లేటయినా ఆశ్చర్యపోనఖ్ఖరలేదు. దానికి కారణం మనమే కావచ్చు. కానీ అంతా దేవుని చిత్తమని చెప్పి సర్దిచెప్పుకొని నిట్టూర్చాను.

ఆయనను యితర సభ్యులను అమెరికా నుండి వొక బృందంగా తెచ్చిన వారి వొకప్పటి నాయకుడు Larry ని గూర్చి వాకబు చేస్తే అతడు చాలా దీనావస్థలో వున్నాడని చెప్పి అతని ఆచూకి తెలిపాడు. నేను San francisco కు వెళ్తే అతడు నిజంగానే తన చర్చిని, పరిచర్యను కోల్పోయిన స్థితిలో వున్నాడు. అతని భార్య అతని విడిచి అతని అసిస్టెంట్‌తో వెళ్లి పోయింది. అతడు చాలా కృంగిన స్థితిలో వున్నాడు. కేవలం కొద్దిమంది సంఘసభ్యులు మాత్రమే అతనితో నమ్మకంగా నిలిచివున్నారు. అతడు మతిచెడిన స్థితిలో వున్నాడు. నన్ను చూడగానే ఎంతో సంతోషించి సముద్రం గట్టువద్దకు తీసికెళ్లి ఏవేవో తినిపించి తాను మాత్రం ఏమి తినకుండా మౌనంగా కూర్చున్నాడు. చాలాసేపు మౌనమే రాజ్యమేలింది మా మధ్య. చివరికి నోరు విప్పాడు. తాను వొంటరితనంలో ఎంతో కృంగిపోతున్నానని, కాబట్టి తాను త్వరలో పెళ్లిచేసుకోబోతున్నానని చేసుకోబోయే ఆమెను కూడా చూపించాడు. ఆమెలోకస్థురాలు. ఆమె వొక Model గా పని చేస్తుంది. నెలనెలా పారిస్ మొదలైన పెద్ద పెద్ద నగరాల్లో జరిగే show లలో వెళ్లి పాల్గొనాల్సి వుంటుంది. ఆమె మిక్కిలి అందగత్తె, పొడగరి. Heavy make-up లో వుంది. నాకెందుకో ఆమెను చూడగానే కొంత అయిష్టత కలిగింది హృదయంలో. 'ఏమంటావ్?' అని అడిగాడు Larry నన్ను ఆమె దగ్గర నుండి బయటికొచ్చేసింతర్వాత.

'కానీ ఆమె నీకు పరిచర్యలో ఏ రీతిగా సహకారిగా వుండగలదు?' అని ప్రశ్నించాను నేనతన్ని చిన్నగా. అతడు ప్రశ్నార్థకంగా నాకళ్లలోనికి చూశాడు' ఆమె నాకు నచ్చింది, ఓదార్చింది, నాకంతేచాలు! ఆమె profession తో నాకు సంబంధం లేదు. I love her and she too loves me' అన్నాడు.

నేను ఏమి మాట్లాడలేకపోయాను. అతడు క్రమేణా పరిచర్య నుండి మరుగై పోయాడు.

దీనికి విరుద్ధంగా యింకో అమెరికన్ ఇండియాకు వచ్చాడు. ఇండియాలో కొందరిని, ఇండోనేషియాలో కొందరు యవ్వనస్తులను తీసుకొని ప్రపంచంలో అనేక దేశాలకు వారిని త్రిప్పి సంగీత సభలేర్పాటుచేసి ఎన్నికలేని ఆ యువతీ యువకులకు కలలో కూడా విమానం ఎక్కగలమని ఆశించని వారికి కొంత మంచిస్థితిని, పేరును కలిగించాడు. వారిలో కొంతమంది అమెరికాలోనే

స్థిరపడిపోయారు ఆ మిషనరీ కుటుంబం కూడా కాలిఫోర్నియా రాష్ట్రంలోనే వుండేది. అతడు హాలెండ్ నుండి వచ్చి అమెరికాలో స్థిరపడ్డాడు. నేను చూసిన 30 దేశాలలో హాలెండ్‌లో శృంగారం, విచ్చలవిడితనమెక్కువ. అక్కడి హోటళ్లలో డ్రగ్స్ కూడా బహిరంగంగా అమ్ముతారు. అందమైన పడుపు వృత్తిలోని వారిని గాజు అద్దాలలో నుండి బయటికి చూపించడానికి ప్రభుత్వం అనుమతిస్తుంది. కానీ అతడు పాస్‌పోర్ట్, వీసా లిప్పించి తీసికెళ్లిన భారతీయ యవ్వనస్థులలోనేవొకడు ఆయన మీద అతని భార్యకు అతడు స్త్రీలోలుడని చెప్పగా నిర్మొహమాటంగా ఆమె అతనికి విడాకులిచ్చేసింది. వారికి ఎదిగిన పిల్లలున్నారు. 'చూడు మీ ఇండియావారు నాకెంతకీడు చేశారో' అని అతడు నా వద్ద ఎంతగానో వాపోయాడు. నేనతనితో వారం రోజులుండి ఓదార్చి అతని భార్య కాళ్లా వేళ్లా పడి కనికరించి విడాకుల నిర్ణయం మార్చుకొమ్మని, అతని బలహీనతను క్షమించమని ఎంత బ్రతిమలాడినా ఆమె వినలేదు. విడాకులిచ్చేసింది. గుండె పగిలిన అతడు ఇండోనేషియా వెళ్లిపోయి ఆదేశానికి చెందిన వొకరిని వివాహమాడి అక్కడే వొక బైబిల్ స్కూల్ పెట్టుకొని తన వారికి శాశ్వతంగా దూరమై పోయాడు.

ఇక కెనడాదేశానికి మళ్లీవచ్చినప్పుడు విన్నిపెగ్‌లో faithtemple అనే చర్చిలో మాట్లాడాను. ఆ పాస్టరమ్మ నాతో మాట్లాడ్తూ బందరులో నా ఆత్మీయ కుమారుడున్నాడు. అతనికి సహాయం చేస్తున్నాను అని తెలిపింది. నేను వాక్యం బాగా చెప్పినందుకు సంతోషించి తన assistant రూడితో నాకు కానుక పంపి 'ఎప్పుడు వచ్చినా వాళ్ల చర్చిలో వాక్యం అందించవచ్చని 'Open Invitation' యిచ్చి పంపింది. ఇంకో చిన్న చర్చి నన్నెంతగానో ప్రేమించి, అభిమానించి News Papers లో కూడా సభలను గూర్చి ప్రకటించి 3 రోజుల సభలు ఏర్పాటు చేశారు. చివరిరోజు నేను వాక్యం చెబుతుండగా పెద్ద ఓడలాంటి కారులో వచ్చి చర్చిలోనికి వొక వ్యక్తి ఆదరబాదరగా దూరి కూర్చున్నాడు.

అతడు రావడంతోనే చర్చిలో కలకలం చెలరేగింది. అతడు వాక్యం వింటున్న సేపు కన్నీరు విడుస్తూనే వున్నాడు. ప్రసంగం చివరిలో alter call యిచ్చే సరికి అతడు ముందుకొచ్చి కన్నీళ్లతో ప్రార్థించి ప్రభుని హృదయంలో చేర్చుకున్నాడు. తర్వాత తెలిసింది అతడొక గొప్ప ప్రాంతీయాధికారి అని వొక scam లో చిక్కుకొని విలవిలలాడి పోతున్నాడని, యిక దిక్కుతోచని స్థితిలో మరణవాంఛతో కారులో పట్టణమంతా పిచ్చివానివలె తిరుగుతున్నప్పుడు ఆ చిన్న చర్చిలోనికి పోయి కూర్చోవాలనిపించి వచ్చి కూర్చున్నాడని ప్రభువు అతన్ని వాక్యం ద్వారా సంధించడంతో అతడు ప్రభుని స్వీకరించి ఆయనను ఆశ్రయించి తెప్పరిల్లాడని తెలిసింది.

ఆయనకు నేను కౌన్సెలింగ్ చేసినప్పుడు చాలా గట్టిగా మాట్లాడాను. ఏదైనా తప్పుచేస్తే ప్రభుని దగ్గర సమస్తం వొప్పుకో. ఆది మానవుడైన ఆదామువలె ఎవరి మీదో నేరాన్ని నెట్టివేయడానికి ప్రయత్నించకు. మనం ప్రభుని కళ్లుకప్పలేం. గెహాజినయమాను దగ్గర కానుకలు స్వీకరించినందుకు శపించబడలేదు గానీ ప్రవక్తతో అబద్ధమాడినందును బట్టి కుష్ఠురోగంతో మొత్తబడ్డాడు. అననీయ, సప్పీరాలు తమ ఆస్తిలో కొంత దాచుకోవడాన్నిబట్టి ప్రాణాలు కోల్పోలేదు కానీ (పరిశుద్ధాత్మునితో) పేతురుతో అబద్ధమాడినందును బట్టి ప్రాణాలు కోల్పోయారు. నీవు తప్పుచేసినా ప్రభువు క్షమిస్తాడు. ఆయనను ఆశ్రయించిన వారిలో ఎవరునూ అపరాధులుగా ఎంచబడరు" (కీర్తన 34:22). కానీ యదార్థంగా అన్నీ ప్రభుని వద్ద వొప్పుకో, అన్నీ చెప్పుకో!' అని నిర్మొహమాటంగా అతనితో మాట్లాడ్డంతో అతడు తనలో వున్నదంతా కక్కేశాడు.

నేనతనితో మాట్లాడే విధానం చూసి స్థానిక పాస్టర్ హడలిపోయాడు. తర్వాత నేను పాస్టర్ గారికి ఈ వాక్యాలు చూపిస్తే అప్పుడాయన కొంత చల్లబడ్డాడు.

**"లోలోపల ప్రేమించుటకంటె బహిరంగముగా గద్దించుట మేలు. మేలును కోరి స్నేహితుడు గాయములు చేయును పగవాడు లెక్కలేని ముద్దులు పెట్టును"** (సామెతలు 27:5-6).

**"నాలుకతో ఇచ్చకములాడు వానికంటె నరులను గద్దించువాడు తుదకు ఎక్కువ దయపొందును"** (సామెతలు 28:23)

**"నీతిమంతులు నన్ను కొట్టుట నాకు ఉపకారము . వారు నన్ను గద్దించుట నాకు తైలాభిషేకము. నేను అట్టి అభిషేకమును త్రోసివేయకుందునుగాక వారి దుష్క్రియలను చూచియు నేను తప్పక ప్రార్థన చేయుచున్నాను"** (కీర్తన 141:5)

పశుప్రాయుడు గద్దింపును అసహ్యించుకుంటాడు. ఆ అధికారి చాలా తనను తాను తగ్గించుకొన్నాడు.

'ప్రస్తుతం నేను మీకేమి సహాయం చేయలేని స్థితిలో వున్నాను. నాపైన నిఘానేత్రాలున్నాయ్. అయితే మా బావగారు లండన్ హైకోర్టు జడ్జి. ఆయన భార్య ప్రజాప్రతినిధి. వారికి మిమ్మును పరిచయం చేస్తాను' అని ఆ అధికారి నాకు వారి అడ్రస్ యిచ్చాడు. అప్పటికప్పుడు వారికి ఫోన్‌లో నన్ను పరిచయం చేశాను. దాన్ని బట్టే నేను తర్వాత లండన్‌కు వెళ్లి కొంతసేవ చేయగలిగాను.

కానీ అంతకుముందు తిరిగి అమెరికాకు వెళ్లి ఫిజీ వారి మధ్య సేవచేశాను.

మళ్లీ కెనడా వెళ్లినప్పుడు ఆ అధికారి ఆ scam శిక్ష నుండి బయట పడ్డాడని కాబట్టి అతన్ని కలిస్తే లేక ఫోన్‌చేస్తే అతడు Toronto కు వెళ్లి పోయినా కృతజ్ఞతగా నాకు పెద్ద మొత్తమే సాయం చేయవచ్చని స్థానిక కాపరి సూచించినా నా ఆత్మ నన్నాపని చేయనీయలేదు. ఎందుకో! స్వస్థపడిన నయమాను, ఎంత బ్రతిమలాడిన ప్రవక్తయైన ఎలీషా అతని వద్ద కానుక తీసుకోలేదు గదా! (సశేషం)

యువజ్యోతి

# విశ్వాస విజయం-II

**(పెద్ద కథానిక) రచన - సిరి**



"“ఛీ!ఛీ! నీవు ఆడదానికంటే అధ్వాన్నం బావా! ఇంత చిన్న దానికే ఏడ్వాలా? ఒకసారి నేను చీకట్లో నుండి వస్తున్న నిన్ను చూసి జడుసుకుంటే పిరికివారు పరలోక రాజ్యానికి పోరని బైబిల్లో వుందని ఏమేమో చెప్పావ్. ఇప్పుడు నీవే భయపడి గడగడలాడ్తున్నావే” అంది స్వప్న వెక్కిరింపుగా.

“అది వేరు, ఇదివేరు. అయినా నీను నా రూమ్‌లోనికెందుకొచ్చావ్?” అన్నాడు శ్రీధర్ బింకంగా. అంతలోనే ఎదురింటి క్రైస్తవ గృహంలోని 6 సంవత్సరాల దివాకర్ Out-house లోనికొచ్చి

‘శ్రీధర్ అంకుల్! మిమ్ముల్ని ‘అద్భుతఘడియ’ T.V. ప్రోగ్రాం చూడటానికి మా ఇంటికి రమ్మంది మా భారతక్క!” అన్నాడు.

శ్రీధర్ కలవరపడి ‘నేను మళ్లీవస్తాననిచెప్పు’ అని ఆ అబ్బాయిని పంపి వేశాడు.

“భారతి అంటే ఎవరు? మన ఎదురించి నీ classmate నల్లపిల్లేనా? ఈ వ్యవహారం ఎప్పట్నుండి సాగుతోంది? ప్రతిరోజూ morning walk అని 6 గంటలకే చల్లగా బయటకు జారుకొని నీవు చేస్తున్న వ్యవహారం యిదన్నమాట! వుండు Daddy రానీ నీ పనిపడ్తాను” అంది స్వప్న బెదిరిస్తున్నట్లు.

“నా పాలిటి రెండో నియంత చిన్నమ్మగారూ! వూరికే నిందలు వేయకండి మా మీద, నాకు T.V. లేదు. వారంలో 3,4 సార్లు వివిధ ఛానెళ్లలో వచ్చే ‘అద్భుతఘడియ’ T.V. కార్యక్రమాలు నా ఆత్మకు టానిక్కులాంటివి. అవి చూడకుండా నేను వుండలేను. ఆ కార్యక్రమాలు చూడటానికి మాత్రమే వారింటికి వెళ్తున్నాను. మా మధ్య అక్రమ సంబంధం అంటగట్టకు తల్లీ” అన్నాడు శ్రీధర్ వేడుకోలుగా.

“నీ కంతగా ఆ ప్రోగాములు చూడాలనుంటే నేను నా pocket money తో నీకొక కలర్ టెలివిజన్ కొనిస్తాను నేను. అంతేగానీ నీవు వాళ్లింటికి యింక ఎంతమాత్రం వెళ్లడానికి వీల్లేదు” అని తెగేసి చెప్పంది స్వప్న. శ్రీధర్ ఆలోచనలో పడ్డాడు. కాస్సేపైంతర్వాత తేరుకొని ‘నీవు నాకేమి టెలివిజన్ కొనియ్యనక్కరలేదు. నేను వాళ్లింటికి పోను. మీ daddy లేనప్పుడు నేనే సమయానికి వచ్చి మీ drawing room లో వుండే పెద్ద Television లో ఆ కార్యక్రమాలు పెడ్తాను. కానీ నీవు కూడా ఆ ప్రోగ్రామ్స్ చూడాలి. అట్లయితేనే నీ షరతులకు వొప్పుకొని వారి ఇంటికి పోను సరేనా?’అన్నాడు శ్రీధర్.

‘అయితే నేను పొద్దున్నే లేవను గదా?’ అంది స్వప్న బుంగమూతి పెట్టి.

‘నేను అలారం పెట్టి ఫోన్ ద్వారా నిన్ను నిద్ర నుండి లేపుతాను. అంతేకాదు ప్రొద్దున్నే నీకు పొగలు కక్కే filter coffee కూడా చేసి నీకు మీ ఇంట్లోని పెద్ద అమెరికా జగ్గు నిండా పోసి అందిస్తాను సరేనా?’ అన్నాడు.

‘సరేలే! నీ చేతి కాఫీ కోసమైనా ఆ అరగంట మీ ప్రోగ్రామ్స్ చూసి ఆ క్రిష్టియన్స్ ఘోషను సహిస్తాన్లే!’ అని అభయమిచ్చింది స్వప్న. సరేలేండి మర్మయోగిగారూ! ముందు నీ జబ్బుకు treatment యివ్వనీ నన్ను. వొక shot (ఇంజెక్షన్) ఇమ్మంటావా లేక tabs వేసుకుంటావా? అంది స్వప్న.

‘ఏదివద్దు! ప్రార్థన చేసుకుంటా. ప్రభువే నన్ను ముట్టి స్వస్థపరుస్తాడు’ అన్నాడు శ్రీధర్ దృఢంగా.

‘అదిగదిగో! ఆ trash అంతా కట్టిపెట్టు. మంత్రాలకు చింతకాయలు రాలవు. మీలాంటివారి భక్తి అంతా ఊహాజనితాలు. తర్కానికి నిలవవు. నోరు మూసుకొని నేనిచ్చిన ట్రీట్‌మెంట్ తీసుకో’ అంది స్వప్న నోటిలో ధర్మామీటర్ పెట్టబోతు.

‘అయితే ! సరే! నోరు మూసుకుంటాను’ అని ధర్మామీటర్ నోటిలో పెట్టుకోకుండా శ్రీధర్ గట్టిగా నోరు మూసుకున్నాడు. స్వప్న చేతిలోని స్టెతస్కోపుతో శ్రీధర్ నెత్తిమీద వొకటిచ్చి అతని నోరు తెరిపించి నోటిలో ధర్మామీటర్ పెట్టింది. (సశేషం)



## ఆదర్శదాంపత్యం పరస్పర ప్రశంసలు (Mutual Appreciation)

భార్యభర్తలు తరచు వొకరి మంచిదనాన్ని, వొకరు ఎదుటివారి గొప్పదనాన్ని గుర్తిస్తూ వొకరినొకరు ప్రశంసించుకుంటూ వుండాలి. పరమగీతం గ్రంథమంతా ప్రియుడు, ప్రియురాలి మధ్య పరస్పర ప్రశంసలతో నిండివున్నాయి గదా! ఎప్పుడూ ఎదుటి వారి తప్పులు మాత్రం ఎత్తిచూపుతూ విమర్శింస్తుంటారు కొందరు. దాంతో బ్రతుకుమీదే ఏవగింపు కలిగి దాంపత్యజీవితం బహు అసహ్యంగా మారిపోతుంది. “బజ్జీలు బ్రహ్మాండంగా చేశావ్. చాలా రుచిగా వున్నాయ్. పోతే ఉప్పేయడం మరచిపోయినట్లుంది. దాందేముందిలే జాడిలో నుండి గోంగూర పచ్చడి తీసివ్వు. అందులో నంజుకొని తింటాను’ అని భర్త అంటే భార్యకు ఎంత సంబరమవుతుందో కదా!

అలా అనడానికి బదులు “ఏం బజ్జీలు చేశావో ఏంటో! మా office క్యాంటీన్‌లో పుల్లమ్మ చేసే బజ్జీలు ఎంత అద్భుతంగా వుంటాయో!’ అని భర్త అంటే ఆ వ్యవహారం యిక చాలా దూరం పోతుంది. అలాగే భార్యకూడా భర్తను ‘చూడండి! ప్రక్కింటి ప్రభాకర్ రావ్‌గారు చేసేది ఇన్‌కంటాక్స్ ఆఫీసులో జవాను ఉద్యోగమైనా రెండు చేతులతో ఎలా ఎడాపెడా సంపాదిస్తున్నాడో! మీరు వున్నారు ఎందుకు?ఆఫీసరంట ఆఫీసరు! పైసాపై సంపాదనలేదు” అని భార్య దెప్పి పొడిస్తే ఆ భర్త ఎంతగానో కృంగిపోతాడు. కాబట్టి భార్యభర్తలూ! మీరు వొకరిసుగుణాల నొకరు గుర్తించి పరస్పరం హృదయపూర్వకంగా వొకరినొకరు ప్రశంసించుకోండి. వొకరి బలహీనతలొకరు ప్రేమతో సహించిభరించండి. అన్నిటికి మించి దేవునిలో సదా ఆనందిస్తూ దేవుని స్తుతించండి. అప్పుడు మీ కుటుంబం పరలోక రాజ్య ప్రతిబింబంగా వుంటుంది సరేనా?



## బైబిల్ టీచర్

అంశం : **హృదయాన్నిగూర్చిన 7 అంశాలు**



కూర్పు : **డా॥ ఎమ్మెస్ ఎస్సీ శాంతవర్ధన్**

**1. ప్రభువే మనం ప్రభుని వాక్యం అంగీకరించేలా మన హృదయాలను తెరుస్తాడు.** లూదియ విషయం అలాగే జరిగింది (అపొ.కార్య. 16:14-15) **2. మన హృదయం క్రొవ్వినదైతే** మనం దేవుని వాక్యం విన్నాదానిని గ్రహించలేము, ప్రభుని హృదయంలో చేర్చుకోము (అపొ.కార్య. 28:26-28). **3. మనం సృష్టికర్తను విడిచి సృష్టాన్ని పూజించినట్లైతే దేవుడు మన హృదయముల దురాశాలను** అనుసరించి, శరీరాలను పరస్పరం అవమానపరచుకొనునట్లు అపవిత్రతకు మనలను అప్పగిస్తాడు (రోమా 1:24-25). **4. జ్ఞానులమని చెప్పుకొనుచు నిజ సృష్టికర్తయైన దేవుని పూజింపక ఆయన వలన సృష్టించబడిన సృష్టాన్ని పూజించేవారు అవివేక హృదయం కలిగి దాని నిండా అంధకారాన్ని కలిగినవారైనవారు** (రోమా 1:22-23). **5. ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచిపెట్టినా తర్వాత తిరిగి తమ హృదయములలో** ఐగుప్తునకు పోగోరిన వారై విగ్రహారాధనకు పూనుకున్నారు (అపొ.కార్య. 7:39-42). **6. నీ హృదయము దేవుని ఎదుట సరియైనదికాదు** (అపొ.కార్య. 8:21). **7. చెడుతనము మానుకొని, మారుమనసుపొంది ప్రభువును వేడుకుంటే (దుష్ట) హృదయాలోచనలు క్షమింపబడ్తాయ్** (అపొ.కార్య. 8:22).

## స్థానిక రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ వార్తలు

★ గుంటూరు కన్నావారితోట (5వలైన్) నగరంపాలెం మధ్య కీ॥శే॥ డా॥ Y.S. రాజశేఖర్‌రెడ్డిగారి కాంస్యవిగ్రహాన్ని ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ K. రోశయ్య గారు ఆవిష్కరించారు.

★ ఆంధ్రప్రదేశ్‌లోని ఇంటర్ పరీక్షలను వారం రోజుల పాటు వాయిదావేశారు.

★ శ్రీ ఇళయరాజ, శ్రీ రెహమాన్ అనే యిద్దరు సంగీత సినీకళాకారులకు భారతప్రభుత్వం పద్మ భూషణ్ అవార్డులు ప్రకటించింది.

★ జస్టిస్ పాల్ డేనియల్ దినకరన్ అనే దళిత క్రైస్తవ హైకోర్టు జడ్జి సుప్రీంకోర్టుజడ్జిగా నియమింపబడకుండా ఆయన మీద ఆస్తికి సంబంధించిన కొన్ని అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయ్. వీరిపై రాజ్యసభలో 75మంది M.P. లు అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు.

★ అమెరికాలో ప్రస్తుత అధ్యక్షుడు ఒబామ ప్రభ తగ్గిపోతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయ్.

★ శ్రీలంకలో ప్రస్తుత అధ్యక్షుడు రణతుంగా తిరిగి అధ్యక్షునిగా ఎన్నకయ్యారు.

**నేడే మీ ధనంతో మన అద్భుత ఘడియ T.V. కార్యక్రమాలు Sponsor చేయండి. ఒక Episode కు 10 వేల రూ॥లు మాత్రమే. T.V. క్లబ్ మెంబర్స్‌గా చేరి నెల నెలా మీ విరాళాలను క్రమంగా పంపండి. మన 'House of Hope' లోని అనాథ బిడ్డలలో వొకరికి నెల నెలా క్రమంగా 600 రూ॥లు పంపి వారిని పోషించండి (యాకోబు 1:27) వందనాలు (Thanks) .**

### మీరు సులువుగా డబ్బు పంపే విధానం

1. పరిచర్యకై Good News Messengers పేరు మీద Guntur లో డబ్బు చెల్లించబడునట్లు మీ వూరిలో crossed డిమాండ్ డ్రాఫ్టు తీసుకొని అది ఎందుకు చెల్లిస్తున్నారో వివరంగా వ్రాస్తూ (ఉదా: అనాథ పిల్లల పోషణకా, టి.వి. సందేశాల స్పాన్సర్‌షిప్‌కా, లేకు దేవాలయ నిర్మాణానికా, సభల నిమిత్తమా అనేవి) రిజిష్టర్డ్ పోస్టులో మా అడ్రసుకు పంపండి.
2. విదేశాలలో వుండేవారు westren union ద్వారా 'శాంతవర్ధన్' గుంటూరు అనే పేరు మీద పంపి ఫోన్ ద్వారా మాకు నంబర్ మరియు యితర వివరాలను తెలియజేయాలి.
3. On line లో డబ్బు పంపే వారు తప్పని సరిగా వాటి వివరాలు పోస్ట్‌కార్డ్ ద్వారా తెలపాలి

మా అడ్రస్ : **బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్, ఎల్షద్దాయ్ చర్చి, 222 కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004.



## ఆర్థిక సౌభాగ్యం విస్తారంగా పండే దేవుని పొలం (ఆర్థిక లేమిలోని వారికి సూచనలు)

విస్తారమైన అప్పుల్లో వున్నానని అప్పుల వాళ్లు పిల్లలను బానిసలుగా పట్టుకుపోవడానికి వచ్చారని అంగలారుస్తున్న ఒక విధవరాలిని ప్రవక్తయైన 'ఎలీషా, నీ దగ్గర ఏముందని' ప్రశ్నించగా నా యింటిలో నూనె కుండ తప్ప యింక ఏదీలేదని ఆమె చెప్పినప్పుడు ఆయన ఆ కుండలోని నూనెను యిరుగుపొరుగు వారి ఇండ్లలో నుండి ఎరువుతెచ్చిన పాత్రలలో నింపమని చెప్పినప్పుడు ఆమె ఆ రీతిగా చేయగా ఆ పాత్రలన్ని నిండి పొర్లి నూనె విస్తారమైంది. ఆ నూనె అమ్మి అప్పులు తీర్చి, ఆమె, ఆమె పిల్లలు సుఖంగా జీవించారు (II రాజులు 4:1-7). కొందరు క్రైస్తవులకు దేవుని సేవకు కానుకలు యివ్వాలని చెప్పినప్పుడు వారికి మహామంట కలుగుతుంది. ద్వేషంతో, మూర్ఖాత్మతో కుతకుతలాడిపోతూ అనేక విమర్శలు చేసి, దేవుని దీవెన పోగొట్టుకుంటారు. మనం లేమిలో ఫలించాలనేది దేవుని చిత్తం. నీ దగ్గరున్న ఎంతకొద్ది మొత్తమైనా సరే దేవుని సేవకు యిచ్చినప్పుడు దేవుడు తిరిగి దానిని నీకు ముప్పదంతలుగా, అరువదంతలుగా, నూరంతలుగా దీవించి యిస్తాడు. ఈ సత్యము గ్రహించి నీ జీవితంలో దాని అమలు చేసేంతవరకు నీవు సత్యమార్గంలో ఆర్థిక దీవెనలను పొందలేవు. ఏ రైతైనా పొలములో విత్తనాలు విత్తకుండానే పంటను కోస్తాడా? దేవుని పొలంలో యిప్పుడే విత్తడం ప్రారంభించి అధికరాబడిని పొందు. యివ్వడం కష్టమైనా, కోత సమయంలో నీకు విస్తారమైన ఆనందం కలుగుతుంది. "కన్నీళ్లు విడుచుచు విత్తువారు సంతోషగానముతో పంటకోసెదరు. పిడికెడు విత్తనములు చేత పట్టుకొని యేడ్చుచు పోవు విత్తువారు సంతోషగానము చేయుచు పనలు మోసుకొని వచ్చును (కీర్తన 126:5-7). GIVE AND SPEND. GOD WILL SEND. **"పేరు పెట్టి నిన్ను పిలిచిన ఇశ్రాయేలు దేవుడనైన యెహోవాను నేనే యని నీవు తెలిసికొనునట్లు అంధకారస్థలములలో ఉంచబడిన నిధులను రహస్య స్థలములలోని మరుగైన ధనమును నీకిచ్చెదను"** (యెషయా 45:3). కొంచెముగా విత్తేవాడు కొంచెంగానే కోస్తాడు. అధికంగా విత్తేవాడు అధికంగానే కోసుకుంటాడు. దేవుడు ఉత్సాహంగా యిచ్చే వారిని ఎంతగానో ప్రేమిస్తాడు (II కొరింథి 9:6-7).

## మహిళాజ్యోతి అంశం : (ప్రేమ వివాహాలు)



**ప్రశ్న : ప్రేమ వివాహాలు బైబిల్ సమ్మతమేనా? లేక తల్లిదండ్రులు చూపించిన సంబంధాలే చేసుకోవాలా?**

**జవాబు :** అబ్రహాము కుమారుడైన ఇస్సాకుకు, తండ్రియైన అబ్రహామే ఎలియాజరు ద్వారా వధువును ఏర్పరచాడు. వ్యక్తిగతంగా ఇష్టపడి చేసుకున్న వివాహాలు కూడా వున్నాయ్. ఉదాహరణకు యాకోబు రాహేలును ప్రేమించి ఆమెకోసం అనేక సంవత్సరాలు కొలువుచేసి మరీ ఆమెను వివాహం చేసుకున్నాడు. ఆదాము కోసం హవ్వను ఏర్పరచి వారిని 'ఏకం చేసిన వాడు దేవుడే'.

కాబట్టి వివాహ విషయములో మొట్టమొదట ప్రార్థించి దేవుని నడుపుదలను ఆత్మలో ముందుగా గుర్తెరగాలి. కేవలం బాహ్య సౌందర్యం వలన మాత్రమే ఆకర్షించబడే వారి ప్రేమ త్వరలోనే చల్లారి పోతుంది. ఒకరి వ్యక్తిత్వం పట్ల వొకరు ఆకర్షితులై క్రీస్తులో ఏకమైనప్పుడు ఆ వివాహవ్యవస్థ పటిష్టంగా వుంటుంది. పెద్దల సలహాలు, ముఖ్యంగా నమ్మకమైన ఆత్మ పూర్ణులైన దైవజనుల సలహాలు తీసుకోవడం మంచిది. తల్లిదండ్రుల కన్నా పిల్లల మంచి కోరేవారు యింకెవరుంటారు? కాబట్టి వివాహవిషయంలో అనుభవజ్ఞులైన వారి మాటకు కూడా విలువనివ్వడం మంచిది. ప్రేమ వివాహాలు తప్పని ఖండించలేము. కానీ విశ్వాసులు, విశ్వాసులనే చేసుకుంటే అది వాక్యానుసారంగా వుంటుంది. కులపిచ్చి, వరకట్న పైశాచికం, దైవవిరుద్ధం. విశ్వాసులను గ్రుడ్డిగా చేసుకోవడం కూడా పొరపాటే. ఏ విశ్వాసిని దేవుడు తన కొరకేర్పచాడో లేదో కూడా ప్రార్థన ద్వారా ధృవపరచుకోవాలి. విశ్వాసులని కూడా గ్రుడ్డిగా చేసుకోకూడదు. నేడు విశ్వాసుల సంఘాల్లో కూడా అనేక మంది వారి పిల్లలు నామకార్థ విశ్వాసులై వున్నారు. మనమేది చేసినా దేవుని మహిమ కొరకే చేయాలనే విషయం మాత్రం మనమెన్నటికి విస్మరించకూడదు. **"వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనది గాను ఉండవలెను; వేశ్యాసంగులకును, వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును"** (హెబ్రి 13:4).

"మేము శరీరధారులమై నడుచుకొనుచున్నను శరీర ప్రకారము యుద్ధము చేయము" (II కొరింథి 10:3)

## హాస్యవల్లరి



సండేస్కూల్ టీచర్ పిల్లలకు, ధనవంతుడు, లాజరును గూర్చిన బైబిల్లోని వృత్తాంతాన్ని (లూకా16:19-31) గూర్చి వివరించింది. లాజరు ఈలోకంలో చాలా బాధలు పడ్డాడని, ధనవంతుని ఇంటిముంగిట పడివున్నాడని, కుక్కలు వచ్చి అతని కురుపులు నాకాయని, ధనవంతుడైతే బహు సౌఖ్య జీవితం జీవించాడని కానీ వారు చనిపోయింతర్వాత లాజరు పరలోకానికి, ధనవంతుడు నరకానికి వెళ్లారని కాబట్టి వారిలో ఎవరివలె వుండాలని కోరుతున్నారని పిల్లలను అడుగగా అందరూ లాజరువలె భక్తిగా జీవించి పరలోకానికి వెళ్లే జీవితం జీవిస్తామని ముక్తకంఠంతో చెప్పారు. అయితే తెలివైన బాలుడు ఎలైజా లేచి 'నేను భూలోకంలో ధనవంతునివలె, పరలోకంలో లాజరువలె జీవించాలనికోరుతున్నానని' తెలివిగా పలికాడు.

## 40 మంది అనాథపిల్లలకు ఒక్కొక్కరికి రెండేసి జతల నూతన వస్త్రాల (Dress) బహుకరణ



## సిబ్బందికి, అనేక మంది పాస్టర్లకు, 200 మంది పేదలకు నూతన వస్త్రాల బహుకరణ



కీ॥శే॥ డా॥ D.G.S. దినకరన్ గారి స్మృత్యర్థం





డా॥ M.S. శాంతవర్ధన్‌గారు వారి కుటుంబసభ్యులు, ఎల్షద్దాయ్ చర్చిసభ్యులు,
**Good News Messengers** సహకారులు సమర్పిస్తున్న

**పరలోకప్రియుడా!** సుమధుర క్రైస్తవ గీతలహరి **D.V.D.** మరియు
**వాక్యక్షణమైనా..** సుమధుర క్రైస్తవ గీతాల ఆడియో **(ACD)**

(పరిచర్యకై నేడే 150/-లు పంపి ఈ రెండింటిని పోస్ట్ ద్వారా పొందండి)

**గీతరచన**
డా॥ M.S. శాంతవర్ధన్‌గారు

**సంగీత సారథ్యం**
డా॥ జాకబ్ జయంత్ వర్ధన్ (జేకె)

**గానం**
డా॥ M.S. శాంతవర్ధన్‌గారు డా॥ జేకె,
శ్రీలేఖ, గీతామాధురి, శివశీల నిపోల్, విన్సెంట్ తదితరులు

**Creative Head** శ్రీ షాలేం విక్రాంత్‌వర్ధన్ (షాలి)   **Technical Head** శ్రీ సామ్యేల్ P. విజ్ఞ

అత్యవసర ప్రార్థనా సహాయానికి ఫోన్లు : 0863-2354536, Cell : 9848113886

## అద్భుతఘడియ T.V. కార్యక్రమాలు



| | | | |
|---|---|---|---|
| ప్రతి సోమవారం ఉదయం గం. 6-30 ని.ల కు శుభవార్త T.V. ఛానెల్లో | ప్రతి మంగళవారం ఉదయం గం. 6-30 ని.ల కు ఆరాధన T.V. ఛానెల్లో | ప్రతి శుక్రవారం రాత్రి 8 గంటల నుండి 8.30 ని.ల వరకు రక్షణ T.V. ఛానెల్లో | ప్రతి శనివారం రాత్రి మహావాక్యవాణి T.V. ఛానెల్లో |

To

If undelivered please return to :
ADBHUTHA GHADIYA
P.O. Box - 306,
Kannavarithota 4th Line,
GUNTUR - 522 004, A.P. INDIA

Regd. No : GTR/58/2009
RNI. No : APTEL/2008/26593

Printed at : Prasanthi Graphics, Kannavari Thota, 6th Line, GUNTUR - 522 004.